పంచబాణకల్ప

సువర్ణ విశ్రమము, నిస్సత్తువ, శరముల బలహీనత, దడ, బ్లడ్ ప్రెషర్, వాతరక్తము, ఆయాసము, మధుమేహము మొదలగు అన్ని బాధ్యములను హరించును. రక్తపుష్టిని, గుండెకు బలమును యిచ్చును. మూత్ర దోషములను హరించును. ఆయుర్వేద పద్ధతులపై శాస్త్రీయముగా తయారు కావబడినది.

30 రోజుల మందు 40 పొట్లములు రు. 15-0-0. వి. పి. 1-0-0 ఆయుర్వేద ఇంజక్షన్లు, ఔషధములు దొరుకును. కేటలాగు ఉచితము.

ఇండియన్ మెడిసిన్ హౌస్
విజయవాడ-2. (ఫోన్ నెం: 818)

Regd. No H-634 200659 4 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్రజనత

Andhra Janata సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం Hyderabad.

ప్రెసిడెంట్
పెద్దలకు
హోరాయిల్, స్నో
స్టాల్కం పౌడర్
RATHOO TRADING CO., MADRAS

సంపుటి 4 హైదరాబాద్, శనివారం 6-9-1958 సంచిక 70

పటాస్కర్ నివేదిక అమలు వచ్చే ఏప్రిల్ వరకు వాయిదా

మద్రాసు ఆర్థిక మంత్రి ప్రకటన

మద్రాస్, సెప్టెంబర్ 5

ఆంధ్ర, మద్రాస్ సరిహద్దు వివాదాలపై శ్రీ పటాస్కర్ చేసిన సిఫారసులు వచ్చే సంవత్సరం ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి అమలు జరుపబడవచ్చునని నేడు మద్రాస్ అసెంబ్లీలో ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రకటించారు.

ఈసంవత్సరం అక్టోబర్ ఒకటవతేదీ నుంచి సిఫారసులను అమలుజరపాలని మొదట నిశ్చయించడితరగదని, అయితే ఇది సాధ్యంకాలేదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

బిల్లు ముసాయిదా కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసి ఉన్నదని, దీనిని ఆంధ్ర మద్రాస్ అసెంబ్లీలు రెండూ ఆమోదించవలసి ఉన్నదని, ఆతరువాత పార్లమెంట్ ఆమోదించాలనీ ఆయన వివరించారు.

సిఫారసులు అమలుజరుపడటంలో జరుగబోవు ఆలస్యాన్ని గూర్చి ప్రశ్నలు లేవనెత్తి ఆక్షేపించగా సమాధానమిస్తూ, పటాస్కర్ తీర్పులో మార్పులు చేయవలసివచ్చినట్లయితే ఆంధ్రప్రభుత్వం పర్యవసానాలను ఎదుర్కొనవలసి వస్తుందని, ఉభయప్రభుత్వాల అభిప్రాయాలు భిన్నమైనవనీ, మార్పులు చేయటానికి ప్రయత్నం చేస్తే అనవసరమైన చిక్కులు ఉత్పన్నం అవ్వడం జరగగలదని ఉభయ ప్రభుత్వాలు అంగీకరించినట్లయితే, అందువల్ల యథాతథంగా తీర్పును అమలుజరపటానికి అంగీకరించడమే మేలని ఆయన అన్నారు. వచ్చే సంవత్సరం తీర్పుకు మేలు వరకు ఓపిక పట్టవలసిందిగా ఆయన సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

జనవరి మాసం నుంచి సిఫారసులు అమలు జరిగేటట్టు ప్రయత్నించడమే అన్న ప్రశ్నకు అది అసంభవమని ఆయన సమాధానమిచ్చారు.

ఆహారం విషయంలో కేంద్రం బాధ్యత

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రకటన

లక్నో, సెప్టెంబర్ 5

ఆహారం అన్నది రాష్ట్రాలకు సంబంధించిన విషయంఅనిచెప్పి రాష్ట్ర ప్రజలకు తగినంతఆహారాన్ని అందజేసే విషయంలో కేంద్రప్రభుత్వం తన బాధ్యతను తప్పించుకొనజాలదని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్ నేడు ఆహారం రాష్ట్ర శాసనసభలో పేర్కొన్న విడివప్పటికీ కేంద్ర, రాష్ట్రాలకు సంబంధించిన సంయుక్త జాబితాలోకూడా ఆహారం పేర్కొనబడినదని డాక్టర్ సంపూర్ణానంద్ అన్నారు.

కేంద్ర ఆహారవిభాగంపై కేంద్ర ఆహారమంత్రి ఇటీవల పార్లమెంట్‌లో చేసిన ప్రకటనను పురస్కరించుకొని డాక్టర్ సంపూర్ణానంద్ పైవిధంగా అన్నారు.

డాక్టర్ సంపూర్ణానంద్ ఇంకా ఇలా అన్నారు:

"ఉత్తర ప్రదేశ్ స్వతంత్ర దేశంకాదు. ఆహారం విషయంలోకాని, మరెట్టి విషయంలోనైనాకాని, ఉత్తర ప్రదేశ్ స్వతంత్రంగా వ్యవహరించజాలదు. ఉత్తరప్రదేశ్‌నుంచి ఇతర ప్రాంతాలకు ఆహారఎగుమతులను నిషేధించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కాలాకాలంగా కోరుతూ వచ్చింది. కాని, మొదట్లో కేంద్రప్రభుత్వం దీనికి అంగీకరించలేదు. ఇప్పుడు తూర్పు జిల్లాలలో ఇటువంటి నిషేధాన్ని అమలు జరిపారు. మరొకవిషయం ఏమిటంటే అత్యవసర వస్తువులచట్టాన్ని అమలు పరచటంలో రాష్ట్ర ప్రభుత్వానికి స్వేచ్ఛాధికారాలులేవు. అందుచేత ఆహారపంపిణీ కేవలం రాష్ట్రప్రభుత్వాలయొక్క బాధ్యతలనటం సబబుకాదు

"అసలువిషయం ఏమిటంటే ఆహార విషయంలో కేంద్రం, రాష్ట్రప్రభుత్వాలు ఒకదానిపైనొకటి ఆధారపడిఉన్నవి. కేంద్రం కొన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నది. ఈవిధంగానే, రాష్ట్రప్రభుత్వాలకుకూడా కొన్నిచిక్కులు ఉన్నవి."

డాక్టర్ రాధాకృష్ణ జన్మదినోత్సవం

రాష్ట్రపతి ప్రభృతుల శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5

ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేడు తమ 70వ జన్మదినోత్సవాన్ని జరుపుకున్నారు.

డాక్టర్ రాధాకృష్ణన్‌కు రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, ప్రధాని నెహ్రూ, కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు మున్నగు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

చైనా సముద్రతీరం పరిమితి పొడిగింపు

ఫార్మోజా గుర్తించడట

తైపే, సెప్టెంబర్ 5

కమ్యూనిస్టు చైనా నిన్నటి దినం ప్రకటించిన 12 మైళ్ళ సముద్ర జలాల పరిమితిని ఫార్మోజా ప్రభుత్వం గుర్తించజాలదని కోమింటాంగ్ విదేశాంగ శాఖ ప్రతినిధి డాక్టర్ యాంగ్ ఇ సింగ్లా నేడు ప్రకటించారు.

అమెరికా మిలటరీ అధికారులు కూడా క్విమోయ్ ప్రాంతానికి తమ నౌకలను పంపేటప్పుడు ఈ మైళ్ళ పరిమితిని మాత్రమే దృష్టిలో పెట్టుకుంటామని ప్రకటించారు.

క్విమోయ్ దీవి ఉత్తర దిశ మూడు మైళ్ళ పరిమితిలోనివస్తుంది కాని దక్షిణవైపు ఆ పరిమితికి అవల ఉన్నదని వారు అన్నారు.



అధిక వర్షాలవల్ల కదం నది ఆనకట్టకు పడిన ఒక పెద్ద గండిని ఈచిత్రంలో చూడవచ్చును.



ప్రవాహ వేగానికి వేళ్ళతోసహా తీవ్రంగా కదిలిపోయిన ఈ వృక్షం, దాని వెనుక కదం ఆనకట్ట గురి అయిన విధ్వంసానికి చిహ్నాపాయంగా నిలిచి ఉన్నది. పైన ఇటు, అటు ఉన్న గీతలు డామ్ ఎత్తును సూచిస్తాయి

క్విమోయ్ పై దాడి జరిగితే ఫార్మోజాపై దాడి జరిగినట్లే

నేపనల్టిసు చైనా రక్షణార్థం రంగంలో దూకటానికి అమెరికా వెనుదీయదని ఐసెన్ హోవర్ హెచ్చరిక

న్యూపోర్ట్, రోడ్‌ఐలాండ్, సెప్టెంబర్ 4

ఫార్మోజా రక్షణార్థం అమెరికన్ సైనిక దళాలు రంగంలో దూకటం అవసరమని భావించిన పక్షంలో అందుకు తాను వెనుదీయనని అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నేడు కమ్యూనిస్టు చైనాను హెచ్చరించారు.

అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌తో బాటాపు రెండుగంటలసేపు చర్చలు జరిపిన అనంతరం అమెరికా విదేశాంగ కార్యదర్శి జాన్ ఫాస్టర్ డల్లెస్ పై విషయాన్ని వెల్లడించారు.

క్విమోయ్ పైభాగాని, మట్సూపైభాగాని మరొకదీవిపైభాగాని దాడిజరిగినట్లయితే ఫార్మోజాకుముప్పువచ్చినట్లుఐసెన్‌హావింవ గలదని కూడా శ్రీ డల్లెస్ హోవర్ అన్నారు.

ఐసెన్‌హోవర్ అనుమతితో శ్రీ డల్లెస్ విలేకరులతో మాట్లాడుతూ, ఫార్మోజా రక్షణకుముప్పు వాటిల్లినట్లు ఇంతవరకు ఐసెన్‌హోవర్ నిర్ధారణ చేయలేదని శ్రీ డల్లెస్ అన్నారు.

ఐసెన్‌హోవర్ కమక ఆట్టిని ప్రయోగించినట్లయితే, చాలా పరిస్థితులు ఉత్పన్నమవుతాయని అన్నారు.

కమ్యూనిస్టు చైనా క్విమోయ్‌పై బాంబులు జరిపినప్పటికీ, క్విమోయ్‌పై దాడి జరపవన్నట్లు బెదిరించినప్పటికీ, శాంతి విషయంలో మానవ కోటి ఆశలను కమ్యూనిస్టు చైనా భగ్నం చేయదని అమెరికా ఆశిస్తున్నదని శ్రీ డల్లెస్ అన్నారు.

కొరియాలోవలెనే కమ్యూనిస్టు చైనా ఇప్పుడు కూడా బలప్రయోగానికి పూనుకొన్నట్లయితే, ఫార్మోజా పరదేశపుల భద్రతేగాక, అంతకంటె పెద్ద సమస్యలకే అది దారి తీయగలదని శ్రీ డల్లెస్ అన్నారు. ఇంతేగాక, దూరప్రాచ్యంలో మరింత విస్తృతంగా సంఘర్షణలు జరిగి, పశ్చిమ రాజ్యాలస్థావరాలకు, తుదకు అమెరికా భద్రతకు కూడా ముప్పువాటిల్లగలదని శ్రీ డల్లెస్ హెచ్చరించారు.

గోదావరి నీటిమట్టం

ధవళేశ్వరంవద్ద మరి రెండు అడుగులు తగ్గుదల

హైదరాబాద్, సెప్టెంబర్ 5

గోదావరి నది నీటి మట్టం నిన్న ఉదయం నుంచి మరి రెండు అడుగులు తగ్గినది.

నేటి సాయంత్రం 5 గంటలకు ధవళేశ్వరం ఆనకట్టపై 15.9 నీరున్నది. 48 గంటల క్రితం ఇక్కడ నీటిమట్టం 17.9 అడుగులున్నది. శబరి, గోదావరి నదుల సంగమస్థానమైన కూనవరంవద్ద నేటి ఉదయం మొదలు సాయంత్రం 5 గంటలలో నీటిమట్టం మూడున్నర అడుగులు తగ్గినది. ప్రస్తుత నీటి మట్టం 55.6 అడుగులు.

పల్లపు ప్రాంతాల నుంచి నీరుతోడివేసే కార్యక్రమం జరుగుతున్నది.

మధ్యప్రదేశ్‌లో అంటువ్యాధులు

ఈ సంవత్సరం 4 వేల మంది మరణించారట

భోపాల్, సెప్టెంబర్ 5

మశూచికం, కలరా వ్యాధుల వల్ల ఈ సంవత్సరం, మధ్యప్రదేశ్‌లో సుమారు 7 వేలమంది మరణించారని ఆరోగ్యమంత్రిణి శ్రీమతి రాణా విద్యావతి నేడు ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించినది.

కంటోన్మెంట్ బోర్డుల పునర్వ్యవస్థీకరణ

అనధికార బిల్లుపై లోక్ సభలో అసంపూర్ణ చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5

కాంటోన్మెంట్ చట్టాన్ని సవరించటానికి గాను శ్రీ బలరామ్ సింగ్ ప్రవేశపెట్టిన అనధికార బిల్లుపై నేడు లోక్ సభలో అసంపూర్ణ చర్చ జరిగినది.

బిల్లును ప్రవేశపెడుతూ, కాంటోన్మెంట్ బోర్డులను పునర్ వ్యవస్థీకరించాలని, వాటిలో ప్రజలు ఎన్నుకొన్న ప్రతినిధులే ఉండాలని, పన్నుల విధింపు విషయంలో ఇతర స్థానిక సంస్థలకు ఉండే అధికారాలు, హక్కులు కాంటోన్మెంట్ బోర్డులకు కూడా ఉండాలనీ, పన్నులు వేసేముందు కేంద్ర ప్రభుత్వం అనుమతి తీసుకోవాలన్న నిబంధన తొలగాలని శ్రీ బలరామ్ సింగ్ అన్నారు.

లోక్ సభ ఆ తర్వాత సోమవారం వరకు వాయిదా పడింది.

కమ్యూనిస్టు చైనాకు రష్యా మద్దతు

దూరప్రాచ్యం విషయంలో అమెరికా వైఖరిపై ప్రవదా విమర్శ

మాస్కో, సెప్టెంబర్ 5

కమ్యూనిస్టు చైనా భూభాగంపైగాని, సరిహద్దు పరిసరాలలోగాని ఏవైనా సంఘటనలు జరుగుతుంటే సోవియట్ రష్యా చేతులుముడుచుకొని కూర్చొన జాలదని కమ్యూనిస్టు పార్టీ పత్రిక "ప్రవదా" నేడు హెచ్చరించినదని టాస్ వార్తా సంస్థ ప్రకటించినది.

ప్రవదా ఇలా వ్రాసినది.

"అతివాద యుద్ధ పేరేపకులనుంచి తమ సోదర చైనీస్ ప్రజలను రక్షించటానికి రష్యన్ ప్రజానీకం సర్వవిధాలా సాయం చేస్తారు. దూరప్రాచ్యం కొత్త సైనిక సాహసానికి ఒడిగట్టిన యుద్ధ నిర్వాహకులపై రష్యన్లు తీసేదుస్తు దెబ్బ తీరప్రాంత దీవులకు గాని, తీర ప్రాంతానికు గాని పరిమితమై ఉండగలదని భావిస్తే అది కేవలం భ్రమ మాత్రమే కాగలదు. రష్యన్లు ఎదురుదెబ్బ దూర ప్రాచ్యంలో సామ్రాజ్య వాదుల దురాక్రమణకు స్వస్తి చెప్పగలదు.

దూర ప్రాచ్యంలో కొత్త సాహసాన్ని ప్రదర్శించటానికి యుద్ధ ప్రేరేపకులు సాగిస్తున్న నన్నాహాలను కాంతి కాంక్షించే దేశాలు గమనిస్తున్నవి.

యుద్ధోన్మాదుల సంకల్పాలు కేవలం భ్రమఅనిరుజువు చేయాలి: విజయవంతంగా దాడిచేయగలమన్న వారి భ్రమను పారద్రోలటానికి దురాక్రమణ దారులను పారద్రోలటానికి వారు తగిన బలం ఉన్నది. లాటిన్, అమెరికా, ఆఫ్రికా, ఆసియా దేశాలేగాక సోషలిస్టు దేశాలు అన్నీ చైనాను సమర్థిస్తున్నాయి సోదర చైనా ప్రజలకు ముప్పు సంభవిస్తేరష్యా చేతులు ముడుచుకొని కూర్చొనలేదు.

తీరసమీపదీవులను పీపుల్స్ చైనాకు అప్పగించటంవల్ల అమెరికా రక్షణకు ప్రమాదమనటంపట్టి అబద్ధమనిస్పష్టంగా తెలుస్తునే ఉన్నది. ఈ దీవులు వాస్తవంగా చైనాకు చెందినవే. అమెరికా ఆజ్ఞాను వర్తియైనచాంగ్ కై షేక్ వీటిని అక్రమంగా అక్రమించుకొన్నాడు.

"తనకు హక్కుగల ఈ దీవులను చైనా స్వాధీన పరచుకొనటం న్యాయ సమ్మతం."

భయానకమైన వాతావరణం ఉన్నమాట నిజం

కేరళ పరిస్థితిపై కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబర్ ప్రకటన

కాలికట్, సెప్టెంబర్ 5

కేరళ రాష్ట్ర పరిస్థితిపై విచారణ జరపబడనున్నది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన విషయమని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఢేబర్ నేడిక్కడ అన్నారు.

ప్రజా స్వామ్య వ్యవస్థలో, రాజకీయ పార్టీలు వాటి విధానాలను, కార్యక్రమాలను ప్రజల ముందుంచటమే ప్రధాన కర్తవ్యమని ఆయన అన్నారు. ఇతర పక్షాలను బలహీనపరచటమే వ్యావహారంగా పెట్టుకొన్న పార్టీలు దీర్ఘకాలం మనలేవని, వాటి విధానాలు, కార్యక్రమాలు అభ్యుదయకరంగా ఉన్నపుడే అవి దీర్ఘకాలం మనగలవని ఆయన అన్నారు.

శ్రీ ఢేబర్ నేటి మధ్యాహ్నం కారులో ట్రిచూర్ నుంచి ఇక్కడకు వచ్చారు. కె.పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ దామోదర్ మీనన్ ఆయన వెంట ఉన్నారు. కాలికట్‌కు రెండు వైళ్ళ దూరంలో పన్నియంకర్ గ్రామంలో రక్షణ మంత్రి శ్రీ వి కె కృష్ణ మీనన్ గృహంలో శ్రీ ఢేబర్ బసచేశారు.

ప్రజాలకు, ఆస్థికి వ్యక్తిగత హక్కులకు రక్షణ లేదని పెక్కుమంది ప్రజలు భయపడేట్టు చేస్తున్నటువంటి ఒక విధమైన వాతావరణం కేరళలో ఏర్పడి ఉన్నదన్న విషయాన్ని కాంగ్రెస్ కాని, కమ్యూనిస్టు గాని విస్మరించజాలదని ఆయన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు.

అమెరికా, ఫార్మోజా నౌకా దళాల సంయుక్త విన్యాసాలు

దక్షిణ కైరాన్ రేవు వద్ద సన్నాహాలు

తైపే, సెప్టెంబర్ 5

అమెరికా కోమింటాంగ్, మెరైన్ దళాలు, సంయుక్త సైనిక విన్యాసాలు జరపటానికి గాను, దక్షిణ ఫార్మోజా తీరం లోని కౌమింగ్ రేవు వద్ద నున్న యుద్ధ నౌకలలో ప్రవేశించనున్నవి.

రేవు సమీపంలో ఉన్న బీచ్‌లో ఈ దళాలు దిగుతవి.

క్విమోయ్ ద్వీప సముదాయం వద్ద శత్రువు కాల్పుల రక్షణ ఏర్పాట్లు పర్యవేక్షించటానికి విన్యాసాలు జరుగుతవి.

ప్రప్రథమంగాఅమెరికన్ కోంగ్ మిడా మెరైన్ దళాలు సంయుక్త విన్యాసాలు జరుపుకున్నవి అమెరికన్ దళాలలో కొన్ని మాత్రమే విన్యాసాలలోపాల్గొంటున్నవి.

ఖమ్మం మార్కెట్ కమిటీ కార్యాలయంలో 17 వేల రూపాయల అదృశ్యం

ఖమ్మం, సెప్టెంబర్ 5

ఖమ్మం మార్కెట్ కమిటీ కార్యాలయంలో అదృశ్యమైన 17 వేల రూపాయలను గూర్చి పోలీసులు విచారణ ప్రారంభించారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, సెప్టెంబర్ 5

అక్టోబర్ నెల	35.39
నవంబర్ నెల	35.37

బ్రిటన్ అందజేసే ఆర్థిక సహాయం అప్పుగా లభిస్తుందట

వడ్డీ రేటు ఇంకా నిర్ణయించ బడలేదని మొరార్జీ ప్రకటన

లండన్, సెప్టెంబర్ 5

ఇండియాకు బ్రిటన్ ఇవ్వదలచిన 4 కోట్ల పౌనుల ఆర్థిక సహాయం అప్పుగా ఇవ్వబడుతుందని భారత దేశ ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు.

అయితే, ఈ సొమ్ముపై ఇండియా చెల్లించవలసిన వడ్డీరేటు ఇంకా నిర్ణయించబడలేదని, ఈ విషయమై సంప్రదింపులు జరుపవలసి ఉన్నదని శ్రీ దేశాయ్ అన్నారు.

ఇండియా ఆర్థిక ఇబ్బందులపై శ్రీ దేశాయ్ బ్రిటిష్ అధికారులతో జరిపిన చర్చలు నిన్న ముగిసినవి.

వచ్చే రెండు సంవత్సరాలలో ఇండియాకు కావలసిన దీర్ఘకాల ఆర్థిక సహాయంవిషయమై ముందుముందు ఇండియా సంప్రదింపులు, తదితర ఏర్పాట్లు చేసుకోగలదని శ్రీ దేశాయ్ అన్నారు.

బ్రిటన్‌లో మీరు జరిపిన చర్చలు తృప్తికరంగా ఉన్నవా అని ప్రశ్నించగా, అవి అసంతృప్తికరంగా మాత్రం లేవని శ్రీ దేశాయ్ అన్నారు.

ఇండియాకు అందజేయబడుతున్న

(మిగతా 4వ పేజీలో)

గమనిక. మాధుకాలమునకు బాంబాయిలవు
ESTD 1914
అన్నిగ్రామాల కొత్తరకముల చేనేత చీరలు
నీలకంఠంనర్సిములు
చేనేత బట్టల దుకాణం
సుల్తాన్ బజార్ ఫోన్: 4907 హైదరాబాద్ ఆంధ్ర

సెలవు

కృష్ణాష్టమి సందర్భంగా నేడు ఆంధ్రజనత కార్యాలయానికి సెలవు కనుక రేపు ఆంధ్రజనత వెలువడదు.

సంపాదకుడు,
"ఆంధ్రజనత"

విళంబినామ సంవత్సరం

శనివారం, సెప్టెంబరు 6, 1958
శ్రావణ బహుళ అష్టమి
అష్టమి రా॥ 11-35
రోహిణి రా॥ 6-45
వర్జ్యం ఉ॥ 10-8 మొ॥ 11-51 వ॥

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు
సంపాదక వర్గం 4808
మేనేజ్ మెంట్ 4950

శనివారం, సెప్టెంబరు 6, 1958

రోగ నివారణ

రోగ గ్రస్తులైన వారి చికిత్సకు ఏర్పాట్లు చేయడం కంటె రోగ నివారణకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలన్న విషయాన్ని ఏవాడో గుర్తించటం జరిగింది. కాని ఈ విషయంలో మన కృషి ఇంకా మందకొడిగానే ఉన్నది. ఆంధ్ర ప్రదేశ్ అయితే మరీ వెనుకబడి ఉన్నది. దీనికి కారణాలు లేక పోలేదు. రోగ నివారణ అన్నది అంత తేలికైన విషయం కాదు. నిజానికి అది క్లిష్టమైన సమస్య. ఆర్థికంగా వెనుకబడి ఉన్న దేశాలలో రోగ నివారణ మరీ కష్టం. జీవన ప్రమాణాలు, జీవన సౌకర్యాలు, విద్యా విజ్ఞానాలు బాగా వృద్ధి చెందినప్పుడే రోగ నివారణ కృషి ఎక్కువగా ఫలిస్తుంది. అయితే, ఈ లోగా చేతులు ముడుచు కొని కూర్చోవాలని కాదు, తార్కికంగా చూస్తే, రోగ నివారణ విషయంలో మనం ఎంత గట్టిగా కృషి చేస్తే దేశాభివృద్ధికి అంత ఎక్కువగా దోహదం ఏర్పడ గలదు.

రోగ నివారణ అన్నది ఆహార పానీయాల విషయంలో ప్రజల అలవాట్లు, నివాస పరిస్థితులు, వృత్తి ఉద్యోగ స్థితిగతులు మున్నగు వెక్కు విషయాలపై ఆధారపడి ఉంటుంది. శరీరంలో ధాతుపుష్టి (ప్రతిఘటన శక్తి) ఎంత ఎక్కువగా ఉంటే రోగాలు అంత దూరంగా ఉంటాయి అయితే, ప్రస్తుత పరిస్థితులు దీనికి అనుకూలంగా లేవు. అందుచేతనే అంటువ్యాధులు, దీర్ఘ వ్యాధులు వ్యాపిస్తున్నాయి. ఈ వ్యాధులను అదుపులో పెట్టడమే ప్రస్తుత సమస్య. మలేరియా, ప్లేగు లేరియా మున్నగు వ్యాధులను నిరోధించటానికి ఇప్పటికే చాలా కృషి జరిగింది. క్షయ వ్యాధి నివారణకు కూడా పెద్ద పెట్టున కృషి జరుగుతున్నది. అయితే, ఈ కృషి ఫలించాలంటే, ఆరోగ్య, వైద్యశాఖలు జరిపే కృషితో పాటు రోగ నివారణ విషయంలో నిరంతరం పరిశోధన జరగటం కూడా అవసరం. ఈ దృష్ట్యా చూసినట్లయితే, మన రాష్ట్రంలో కూడా రోగ నివారణ విషయంలో పరిశోధన జరపటానికి ఉద్దేశించబడిన ఒక సంస్థకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఇటీవల ప్రారంభోత్సవం చేయటం హర్షించదగిన విషయం.

అయితే, ఈ సందర్భంలో మరొక విషయాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవటం అవసరం. కేవలం రోగాలు రాకుండాను, రోగాలు ముదరకుండాను చేసుకోవటానికి ఏదో మందూ మాకూ సేవించటం వల్ల ప్రయోజనం లేదు తాత్కాలిక కాపుదల వల్ల తాత్కాలిక ప్రయోజనాలు మాత్రమే కలుగుతాయి మందుల వల్ల శాశ్వత మేలు కలగాలంటే, అవి మనిషికి సంపూర్ణ ఆరోగ్యం చేకూర్చేవిగాను, శరీరంలో అశక్తతను తొలగించి, శరీర ధారుడ్యాన్ని పెంపొందించేవిగాను ఉండాలి. ఆయుర్వేద, హోమియో పతి వైద్య విధానాలలోనే ఇట్టి ఔషధాలు ఎక్కువగా లభిస్తాయి. రోగ నివారణ విషయంలోపరిశోధన జరిపేవారు అభిమాన దురభిమానాలను పక్కకుపెట్టి, పై విషయాన్ని దృష్టిలో పెట్టుకొన వలసి ఉంటుంది.

వరంగల్ లో పి.స్సి.సి. కార్యవర్గ సమావేశం

కార్యక్రమాన్ని గూర్చి శ్రీ పి. రంగారెడ్డి వివరణ

హైదరాబాదు, సెప్టెంబరు 4

సెప్టెంబరు 7వ తేదీన వరంగల్ లో జరుగనున్న ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభలో ముఖ్యంగా మండల కాంగ్రెస్ కమిటీలను పటిష్టం చేసే విషయం చర్చకువస్తుంది.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పి. రంగారెడ్డిగారు ఈ రోజున ఒక ప్రకటనచేస్తూ కాంగ్రెసును సరియైన పద్ధతులలో పునర్నిర్మించడానికి మండల కాంగ్రెస్ కమిటీలు ఆధారభూతమైన ముఖ్య అంగాలుగా ఉండాలని మాతవ కాంగ్రెస్ నిబంధనావళి స్పష్టం చేస్తున్నదనీ, మండల కాంగ్రెస్ కమిటీలను స్థాపించే కార్యక్రమాలను ఇదివరకే జిల్లా కాంగ్రెస్ కమిటీలు చేపట్టినవనీ, ఇంత వరకూ కాగితం మీద ఉండిన యీ సంస్థలు బాగా పనిచేయసాగినవనీ అన్నారు.

శ్రీ రంగారెడ్డి ఇంకా యిలా అన్నారు:

"కాంగ్రెసు తనలక్ష్యమైనసాంఘిక విప్లవాన్ని సాధించడానికి మండల కాంగ్రెస్ కమిటీల కార్యక్రమం అతి ముఖ్యమని ఢిల్లీలో జరిగిన ప్రదేశ్ కాంగ్రెస్ అధినేతల సభ పునరుద్ఘాటించింది. కనుక మండల కాంగ్రెస్ కమిటీల కార్యక్రమాన్ని బలపరుచుకుగా సాగించడం అవసరం. ఈ కమిటీలు సమర్థంగా తమ పని సాగించాలంటే కాంగ్రెసులోని ఉత్తమోత్తములు వాటి కార్యకలాపాలలో శ్రద్ధ వహించాలి కనుకనే పార్లమెంటు, సభ్యులకూ, అసెంబ్లీ సభ్యులకూ ఏ. ఐ. సి. సి. సభ్యులకూ, పి. సి. సి. సభ్యులకూ, జిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యులకూ చెరి ఒక మండల కాంగ్రెస్ కమిటీని ఒప్పజెప్పాలని నిశ్చయించబడింది. మండలుల సంఖ్య ఒక మాసంలోపుగా పూర్తి కావలసి ఉన్నది. నిర్ణీతకాలంలోపుగా మండలుల సంఘటనకు ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం ఒక కార్యక్రమం తయారు చేస్తుంది

"కాంగ్రెస్ సిద్ధాంతాలను గూర్చి కాంగ్రెస్ విధానాలను గూర్చి, కాంగ్రెస్ కార్యక్రమాన్ని గూర్చి ప్రజలకు ప్రబోధించడం గూడా ముఖ్యమైనదే ఈ విషయంగూడా వరంగల్ సభలో చర్చకు వస్తుంది. అక్టోబర్ 2వ తేదీ నుంచి తమ తమ మండల కమిటీలలో ఒక నిర్ణీత కార్యక్రమాన్ని అమలు చేయాలని పార్లమెంటు సభ్యులూ, అసెంబ్లీ సభ్యులూ కోరబడతారు,

"ఆనాడు ప్రాథమిక సభ్యుల సభ కూడా జరుగుతుంది. కాంగ్రెస్ నిబంధనావళిలో ఈ సభ 'జనరల్ అసెంబ్లీ' అని పిలవబడుతున్నది తమతో ఆలోచించడం లేదని ప్రాథమిక సభ్యులు ఫిర్యాదులు చేస్తున్నారు వారి కోర్కె సమంజసమైనదే, వారిని నిర్లక్ష్యం చేయగూడదు. కనుక ప్రాథమిక సభ్యుల సభ జరుపబడుతుంది. ఈ ప్రాథమిక సభ్యుల నుండి కాంగ్రెసుకు సేవచేయడానికి, కాంగ్రెస్ కార్యక్రమాన్ని సాగించడానికి కొంత మంది వాలంటీర్లుగా చేర్చుకొనవలసి వారు. నూరు కుటుంబాలలో ఒక్కడైనా సాంఘిక ఆర్థికాభివృద్ధి కార్యక్రమానికి తోడ్పడాలనే లక్ష్యంతో ఇలా చేయబడుతున్నది.

"గాంధీజయంతి నాడు (అక్టోబరు 2) పాదయాత్ర ప్రారంభించి వారంలోపులు నిర్ణీత కార్యక్రమాన్ని నిర్వర్తించాలని కాంగ్రెస్ కార్యకర్తలందరు (మంత్రులతో సహా) కోరబడతారు.

"మండలకాంగ్రెస్ కమిటీలచ్చారా రైతులకు సహాయం చేయడంలో కాంగ్రెస్ వాదులు నిర్వర్తించవలసిన పాత్ర చాలా ముఖ్యమైనది, ఈ విషయం సభలో చర్చకు వస్తుంది.

"ఇంతేగాక కాంగ్రెస్ లోని యువజన కాంగ్రెసు, మహిళా విభాగం, కిసాన్ విభాగం, ఐ.ఎన్.టి.యు.సి. మొదలైన సంస్థల కార్యకలాపాలను గూర్చి, కాంగ్రెస్ కార్యకలాపాలతో ఈ సంస్థల కార్యకలాపాలను సమన్వయం చేయడాన్ని గూర్చి వరంగల్ సభ విచారణ చేస్తుంది."

శ్రీ రంగారెడ్డిగారు 7 వ తేదీ ఉదయం వరంగల్ కు బయలుదేరి వెళ్ళి మరునాడు నగరానికి తిరిగి వస్తారు.

గ్రాహం నివేదికను చర్చించటానికి మండలి సమావేశం

ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని పాక్ ప్రధాని ప్రకటన

కరాచీ, సెప్టెంబర్ 8

డాక్టర్ ఫ్రాంక్ గ్రాహం సమర్పించిన తాజా నివేదికను చర్చించటానికి సమావేశం జరపాలని భద్రతామండలికి విజ్ఞప్తి చేయాలన్న విషయాన్ని పాక్ ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నదని ప్రధాని ఫిరోజ్ ఖాన్ నూన్ నేడు నేషనల్ అసెంబ్లీలో వెల్లడించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ నూన్ సై విషయాన్ని వెల్లడించారు శ్రీ యూసఫ్ జబ్బుల్లా భద్రతామండలి ఈ విషయాన్ని త్వరగా నిర్ణయించ లేకపోతే, "హిందూ ఆధిపత్యాన్ని సహించటంకన్న కమ్యూనిస్టు గుడారంలో చొరబడటానికి సందేహించనని" ప్రధాని శ్రీ నూన్ కిందటి బడ్జెట్ సమావేశంలో అన్నారు.

శ్రీ నూన్ "కమ్యూనిస్టు" పదాన్ని నేను వాడలేదు,

శ్రీ యూసఫ్ మీరన్నట్టు నేను అధికారి కార్డులు చూపి రుజువు చేస్తాను.

శ్రీ నూన్: అవ్వు డైనా వా ప్రసంగం తప్పుగా చిత్రించ బడినదని వాదిస్తాను.

ఆంధ్ర ప్రదేశ్ భూసంస్కరణల బిల్లు

ఢిల్లీలో కాంగ్రెస్ ఉప సంఘంతో ముఖ్య మంత్రి చర్చించగలరట

హైదరాబాద్, సెప్టెంబర్ 4

ఆంధ్ర ప్రదేశ్ భూ సంస్కరణల బిల్లును గూర్చి, తాను త్వరలో ఢిల్లీ వెళ్ళినపుడు కాంగ్రెస్ ఉపసంఘంతో చర్చించ గలనని ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి వేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు పెంచటం వల్ల ప్రణాళికలో చేర్చబడని ఇతర ఖర్చులవల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టమైన విషయాన్ని అక్కడ అధికారులతో చర్చించ గలనని కూడా ఆయన వెల్లడించారు.

శ్రీ సంజీవరెడ్డి ఈ నెల 19వ తేదీన ఢిల్లీ వెడతారు. 22వ తేదీవరకు ఆయన అక్కడే ఉంటారు.

అచ్చంపేట ఉపాధ్యాయసంఘం

అచ్చంపేట, సెప్టెంబర్ 4

అచ్చంపేట తాలూకా ఉపాధ్యాయ సంఘం ఎన్నికలు ఆగస్టు 31వ తేదీన హైస్కూలు భవనములో జరిగినవి. సభకు శ్రీ అబ్దుల్ గఫూర్ గారు (హైస్కూలు టీచర్) అధ్యక్షత వహించారు. ఈ క్రింది విధంగా ఎన్నికలు జరిగినవి.

అధ్యక్షులు: శ్రీ కె. కిష్టయ్యగారు (సూపరింటెండెంటు స్పెషల్ స్కూలు, లింగాల)

ప్రధాన కార్యదర్శి: శ్రీ జానకి రాంరెడ్డిగారు హెడ్మాస్టరు ప్రాథమిక పాఠశాల అచ్చంపేట,

సహాయ కార్యదర్శి: శ్రీ వెంకట నారాయణాచారి (టీచర్ తాడూరు.)

కార్యనిర్వాహక వర్గ కార్యదర్శి: శ్రీ ఎ. శ్యామసుందరరెడ్డిగారు (అసిస్టెంటు టీచరు హైస్కూలు, అచ్చంపేట.)

కోశాధికారిణి: శ్రీమతి వెంకట రత్నమ్మ.

వర్తకసంఘం హర్తాళ్

అచ్చంపేట, సెప్టెంబర్ 4

అచ్చంపేట తాలూకా స్థానిక వర్తకసంఘం, హైదరాబాద్ నగరము నైజీపించబడిన అత్యాచారాలు పన్ను హెచ్చింపుకు నిరసన సూచకముగా గతనెల 28వ తేదీన హర్తాళ్ జరిపినది దుకాణములన్నియు ఆరోజు పూర్తిగా మూసివేయబడినవి.

గాంధీ మెడికల్ కళాశాల కొత్త భవనాలకు గత నెల 31 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం

ఎగుమతులను వృద్ధి చేయటానికి హెచ్చు అవకాశాలు

సలహామండలి సమావేశంలో వాణిజ్య వర్గాలకు శ్రీ శాస్త్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5

ఎగుమతులు వృద్ధిచేయటానికి శక్తివంచన లేకుండా కృషి చేయవలసిందిగా వాణిజ్య వర్గాలకు కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖామంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి గత ఆగస్టు 31వ తేదీన జరిగిన ఎగుమతుల అభివృద్ధి సలహా మండలి సమావేశంలో విజ్ఞప్తి చేసారు.

అభిజ్ఞప్తిలో ఆయన ఇలాఅన్నారు: ఈ మండలికి యీ కొత్త పేరు పెట్టడాన్ని బట్టి ప్రస్తుత ఆర్థిక పరిస్థితిలో ఇండియా ప్రభుత్వం ఎగుమతుల అభివృద్ధికిఎంత ప్రాముఖ్యం యిస్తున్నదీ స్పష్టం కాగలదు. ఎగుమతులకు దోహదం చేసే వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం యివ్వడానికి వీలుగా మండలిసభ్యత్వం విస్తృత పరచబడింది. ఒక స్థాయీ సంఘాన్ని కూడా నెలకొల్పాలని సంకల్పించారు. ఈ స్థాయీ సంఘం తరుచు సమావేశమై ప్రభుత్వానికి, ఎగుమతుల అభివృద్ధి డైరెక్టరు కార్యాలయానికి సలహాలు యిస్తూ ఉంటుంది

ఎగుమతుల అభివృద్ధి అత్యావశ్యకం

ఎగుమతులను అభివృద్ధి చేయడం అత్యావశ్యకమని గడచిన రెండు మూడు నెలలలో నేను అనేక పర్యాయాలు ఉద్ఘాటించి ఉన్నాను. విదేశీ ద్రవ్య సమస్యను పరిష్కరించడానికి ఎగుమతులను అభివృద్ధి పరచడం వినా మార్గాంతరం లేదు.

1957 నవంబరులో మనం 58.74 కోట్ల రూ సరుకులను ఎగుమతి చేయగా 1953 ఏప్రిల్ లో 41.42 కోట్లరూ సరుకును మాత్రమే ఎగుమతి చేయగలిగాము, మే లో ఎగుమతులు కొంత పెరిగినాయి గాని మళ్ళీ జూన్ లో రేవు కార్మికుల సమ్మెవల్ల ఎగుమతుల విలువ 27.78 కోట్ల రూ, కు తగ్గిపోయింది. 1957 వ సంవత్సరం ప్రథమార్థంతో పోలిస్తే యీ సంవత్సరం ప్రథమార్థంలో మన ఎగుమతుల విలువ 51 కోట్ల రూ తగ్గి పోయింది. అయితే అదే కాలంలో దిగుమతుల విలువ 100 కోట్ల రూ. తగ్గి పోవడం ఆనేది గమనార్హమైన విషయం.

ఎగుమతి దిగుమతి వ్యాపారాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తొలగించడం ఎలాగ అన్నదే మనం ఎదుర్కొంటున్న సమస్యలలో కెల్లా అగ్రగణ్యమైనది ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వమూ, పరిశ్రమలూ కలిసి కృషి చేయాలి

అయితే ప్రస్తుత పరిస్థితులు పూర్తిగా నిరాశా జనకమైనవని చెప్పడానికి వీలు లేదు ఉదాహరణకు తేయాకు ఎగుమతుల సంగతి తీసుకుందాం. 1957 వ సంవత్సరం మొదటి ఆరునెలల్లో 1748 లక్షల పౌన్లు తేయాకు ఎగుమతి కాగా, 1958 వ సంవత్సరం మొదటి ఆరు నెలల్లో 1905 లక్షల పౌన్లు తేయాకు ఎగుమతి అయింది.

అంతేగాక కొన్ని కొత్త మార్కెట్లకు మనం సరుకును ఎగుమతి చేయగల్గుతున్నాం, కొన్ని రకాల సరుకులను ఇతోధికంగా ఎగుమతి చేస్తున్నాము. కొత్తగా ఏర్పాటు చేసిన పరిశ్రమలలో ఉత్పత్తి అయిన సరుకును విదేశాలను ఎగుమతి చేయడానికి మనం చేస్తున్న కృషి కొంతవరకు ఫలప్రదం అవుతోంది.

ముఖ్యంగా తేయాకు, వస్త్రాలు, జనపనారతో తయారు చేసే సరుకు వీటి ఎగుమతి వల్లనే మనకు విదేశ ద్రవ్యం అధికంగా లభిస్తోంది. ఈ సరుకుల దిగుమతి విషయంలో మనంయథా ప్రకారంగా పూనికతో కృషి చేయాలి ఈ ఏటి ఎగుమతులు కనీసం 1957 వ సంవత్సరపు ఎగుమతుల కన్నా తగ్గిపోకుండా చూడాలి

పోతే మన తేయాకు, కాఫీ గింజల విషయంలో ఎగుమతులను అభివృద్ధి చేయడానికి యింకా ఎంతో అవకాశం ఉందనే నా విశ్వాసం

వస్త్రాలు

వస్త్రాల ఎగుమతులు తీసుంచి పోవడం విచారకరం, ఈ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను నేను ఎరుగక పోలేదు. ఇటీవలనే ఒక నిపుణుల సంఘం వీటిపై పరిశీలన జరిపింది వస్త్ర పారిశ్రామికులు దృఢ నిశ్చయంతో కృషి చేస్తే సత్ఫలితాలు సిద్ధించగలవని నేను గట్టిగా నమ్ముతున్నాను. వస్త్రాల ఎగుమతి విషయంలో చేయబడిన వివిధ సూచనలను నేను పరిశీలిస్తున్నాను. ప్రభుత్వం యథాశక్తిగా ఈ విషయంలో తోడ్పడగలదని నేను మండలికి హామీ యిస్తున్నాను.

జనపనారతో తయారు చేసే సరుకును, వంటనూనెలను మరింత ఎక్కువగా ఎగుమతి చేయడానికి మనం పూనుకోవాలి. అయితే ఎగుమతుల విలువ తగ్గిపోవడానికి కొన్ని అనివార్యమైన కారణాలు కూడా లేకపోలేదు ఆర్థిక మాంద్యం తొలగి పోగానే, వ్యాపారం మళ్ళీ పుంజుకొని ఆదాయం పెరుగగలదని విశ్వసిస్తున్నాను.

రానున్న కాలంలో పరిస్థితులు అనుకూలించే సూచనలున్నందువలన మన ఏర్పాట్లను పటిష్టం చేసుకుని వ్యాపార సామర్థ్యాన్ని అభివృద్ధి చేయవలసిన మన దృష్టిని కేంద్రీకరించాలి వ్యవసాయ, ఖనిజ సంపదకు సంబంధించి సంతవరకు భారత దేశంలో కొంత వరకూ స్వతసిద్ధమైన అనుకూలతలు, పరిస్థితులు కలవు, నగదు పంటలను ముఖ్యంగా మాసెనిజలు, ముడి పత్తి పొగాకు ఉత్పత్తులను, పొగాకు ఉత్పత్తి పెంపొందించడంలోను, ముడి ఖనిజాల రవాణా ఏర్పాట్లను కూడా చక్కబరచగలగడం లోను మనం కృతకృత్యులమైనప్పుడు ఎగుమతులవల్ల వచ్చే విశేష ఆదాయాన్ని రాబట్టడం కష్టం కాదు.

భౌగోళికంగా భారత దేశపు ఉనికి యిందుకు కొంతవరకూతోడ్పడగలదు. మన రేవులు ప్రాకృతికమాలలోని మిత్రదేశాలకు ఎదురుగా వున్నందున మన కొత్త పరిశ్రమలలో ఉత్పత్తి అయిన సరుకులను సరసమైన ధరలకు మన వర్తకులు అయా దేశాలకు ఎగుమతి చేయడానికి వీలున్నది.

మన ఇరుగు పొరుగు దేశాల ప్రజల అవసరాలు, అభిరుచులు,మనవి ఒక్కటిగానే వున్నందున కొత్తగా పట్ల సహజంగా ఉండే ఔదాసీన్యం తొలగిపోయిన తరువాత అయా దేశాలలో ఎగుమతులపట్ల ఆదరణ పెరుగగలదు అప్పుడు హెచ్చుగా ఎగుమతులను సాగించడం మన వర్తకులకు సులభం కాగలదు.

వ్యాపారస్తుల పాత్ర

మన ఎగుమతుల పెంపుదల కృషి సాఫల్యం పంట పండించే రైతులలో వస్తువులను ఉత్పత్తి చేసే పారిశ్రామికుల మీదకంటే కూడా ఎక్కువగా వ్యాపారులమీదే ఆధారపడి ఉంది. నౌకా వాణిజ్యం వస్తు విక్రయాలలో మనకు సిద్ధ హస్తులనని ఆదికాలంలో పేరు తెచ్చుకున్నాం. అయితే ఇటీవల వరకూ అంతర్జాతీయ వ్యాపార రంగంలో మన అవకాశాలు చాలా పరిమితంగా వుండేవి. కాని యిప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది.

మన అంతర్జాతీయ వాణిజ్యం వృద్ధి అయినప్పటి నుంచి మన వ్యాపారులు దేశ పురోభివృద్ధి కృషిలో ప్రముఖ పాత్రను నిర్వహిస్తున్నారు. ఎగుమతులను ఎక్కువ చేయాలన్న ఉత్సాహం యిప్పుడు ఎక్కువైంది. మన వ్యాపార సంస్థలు సామర్థ్యంలోనేమి, నమ్మకమైన సరుకులను అందించడంలోనేమి విదేశ సంస్థలతో తులతూగే శుభదినం కోసం నేను ఎదురు చూస్తున్నాను. ఈ లక్ష్యాన్ని సాధించడానికి ముందు మనం చాలా కష్టపడవలసి ఉంది. అన్నింటికి మించి ఇతోధికంగా క్రమబద్ధమైన, వ్యవస్థీకృతమైన కృషి ఎక్కువగా కావాలి. వాణిజ్య మండలులు యీ విషయంలో విశేషంగా తోడ్పడగలవు. వాణిజ్య మండలుల సమాన్య లోగడ జేసిన కృషి, యికముందు చేయనున్న కృషి బహుశా ప్రశంసనీయం.

ఎగుమతులను ప్రోత్సహించడానికి కృషి

ఎగుమతులను ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం ఇతరుండు ఎగుమతుల ప్రోత్సాహ సంఘాలను ఏర్పాటు చేసింది. నూలు వస్త్రాలు, మాయపట్టు, రేయనులు, ప్లాస్టిక్సు, తోలు పొగాకు, జీడిపప్పు, మిరియాలు, అభ్రకం, లక్క, ఇంజినీరింగు యంత్ర పరికరాలు, రసాయనికాలు, ఆటసామగ్రి ఉత్పత్తిదార్లు పరిస్థితిని పరిశీలించి ఎగుమతులను పెంపొందించడానికి ఈ సంఘాలు విశేషంగా తోడ్పడుతున్నాయి,

ఫీచరు పిల్లల ఎగుమతిని ప్రోత్సహించడానికి ఒక ఎగుమతుల పెంపుదల సంఘం యిటీవల నెలకొల్పారు ఔషధాలు, సారాయి, చెరుకు పిప్పి తివాచీల విషయంలో చిన్న చిన్న నిర్వాణ బృందాలు ఏర్పాటు అయినాయి. తేయాకు, కాఫీ రేకిత వస్త్రాలు పట్టు చేతి తయారీ వస్తువుల ఎగుమతులను పెంపొందించడానికి ఎగుమతుల అభివృద్ధి మండళ్ళు సహాయ పడుతున్నాయి రేవు అధికారులకు సలహాలిచ్చి తోడ్పడడానికి రేవులవద్ద ఎగుమతుల పెంపుదల సంఘాలు వున్నాయి మానె, మానెయేతర వ్యాపారుల ప్రతినిధులతో ఒక సంఘం ఘనమైన త్వరలో ఏర్పరచ దల్చాము ఆ సంఘం తాయారు చేసిన వివరాలను త్వరలోనే ప్రకటిస్తాము

విదేశ మార్కెట్లలో మన సరుకులకు తగిన ప్రచారం అభివృద్ధిచేయటం మాడ్డం లో ప్రదర్శనలు, ప్రచార శాఖల డైరెక్టరు కార్యాలయాలు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాయి. కమర్షియల్ ఇంటెలిజెన్సు డైరెక్టరు కార్యాలయం నుంచి విదేశాలలోని మన కౌన్సిలు కమిషనర్ల వరకూ అందరూ మన వ్యాపారులకు అవసరమైన సహాయమంతా చేస్తున్నారు. ఎగుమతుల పెంపుదల డైరెక్టరు కార్యాలయం చేస్తున్న సహాయాన్ని మన వ్యాపారులు సద్వినియోగ పరుచుకోగలరని ఆశిస్తున్నాను.

సిద్ధిపేట పద్మశాలి సేవా సంఘం ఎన్నికలు

సిద్ధిపేట, సెప్టెంబర్ 4

ఆగస్టు 28 వ తేదీన సిద్ధిపేట శ్రీ భక్త మార్కండేయ దేవాలయ శంకుస్థాపనోత్సవము శ్రీ ఉచ్చ శంకరయ్య గారిచే గావింపబడినది. తర్వాత శ్రీ శంకరయ్యగారి అధ్యక్షతన సిద్ధిపేట పద్మశాలి సేవాసంఘ ఎన్నికలు జరుపబడి, ఈ దిగువ పేర్కొనబడినవారు ఏకగ్రీవముగా ఎన్నుకోబడిరి:

అధ్యక్షులు: శ్రీ మచ్చ శంకరయ్య.
ఉపాధ్యక్షులు: శ్రీ గుండు గౌరయ్య,
కార్యదర్శి: కచ్చ కిష్టయ్య, సహాయ కార్యదర్శి: వడ్డెపల్లి అనంతరాములు.
కోశాధికారి: మేర్గుసుదర్శనం.

కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు లగిశెట్టి సత్యనారాయణ, ఇరుకుల్ల చంద్రయ్య, పెద్ది సుందరయ్య, తేలికొయ్య, బల్లి బాల్ నర్సు, పెండెం వారాయణ గారలు;

హరిజన సంక్షేమ దినోత్సవం

కాకినాడ, సెప్టెంబరు 2

తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ తాలూకా కొజులూరు గ్రామంలో సరకాలం నుండి ప్రయివేటు లేక బిక్క అనే తగువులో నున్న శ్రీ పరమేశ్వరాలయంలో ఆగస్టు 30వ తేదీ జిల్లా హరిజన సేవక సంఘం వారి ఆధ్వర్యమున 8-30 మంది హరిజనులు ప్రవేశించి ప్రార్థనలు జరిపిరి. కార్యదర్శి శ్రీ కరకోపం, శ్రీ ఫణి శాస్త్రి, డిప్యూటీ కలెక్టర్ శ్రీ జి. వి. నరసింగరావుగారు ఈ దేవాలయ ధర్మకర్త, పూజారి మొదట కొంత సేపు దేవాలయ ముఖద్వారం వద్ద అడ్డుకుండగ సరారీ అయిరి శ్రీ డిప్యూటీ కలెక్టరు వారు చాలా శాంతిమాటలు, పెద్దరికి తనంతోను ధర్మకర్తను, పూజారిని రప్పించి హరిజనులకు అవకాశం కల్పించిరి. ఈ దేవాలయములోనికి హరిజనులు రాకూడదని, ఇది ప్రయివేటు సొత్తు అని చాలా కాలం నుండి వాదన జరుగుచున్నది. కడకు ప్రభుత్వం దీనిని పబ్లిక్కు దేవాలయంగా ప్రకటించినది, హరిజనులు దేవాలయ ప్రవేశం గావించి ధర్మ విజయము నొందిరి. సవర్ణులు కూడా చాలా మంది యిందు పాల్గొనిరి. సమిష్టి ప్రార్థనలు జరిగినవి.

ప్రార్థనానంతరం దేవాలయప్రాంగణములో శ్రీ జి. వి. నరసింగరావు గారి అధ్యక్షతను సభ జరిగినది చాలా మంది సవర్ణులు, హరిజనులు హాజరైరి గ్రామ పెద్దలున్నూ గలరు. అధ్యక్షులు మాట్లాడుతూ ఈ రోజునే గాంధీజీ హత్య గావించబడి రనియు, వారు హరిజనోద్ధరణకై చాలా కృషి సల్పిరనియు, అందువల్లనే ప్రతి నెలా 30వ తేదీన ప్రతి గ్రామములోను హరిజన సంక్షేమ దినోత్సవం జరుపుటకు యేర్పాటు జరిగినదనియు చెప్పిరి. ప్రజలందరూ ఈశ్వరుని బిడ్డలనియు, దేవునికి హరిజన, గిరిజన అనే భేదపాతం లేదనియు, అందరికి సమాన న్యాయము చేయుటయే ఆయనసంకల్పమనియు; ప్రభుత్వ శాసనములతో నిమిత్తం లేకుండగ ప్రజలు తమలో నున్న హెచ్చు తగ్గు భావమును, ద్వేష భావములను విడచి, పవిత్ర హృదయములతో దీనజనోద్ధరణ జరపాలనియు; అదే దేశానికి, హిందూ సంఘానికి లాభదాయకమనియు చెప్పిరి. హరిజనులు దేవాలయములోనికి రాకూడదనుచు శ్రీ శాకుళం జిల్లాలో ఒక ప్రసిద్ధ దేవాలయ ధర్మకర్త మొదట అనేక ఆటంకములు కలిగించి తుదకు జ్ఞానసంపత్తినిమిత్తం లేకుండా హృదయ పరివర్తనం పొంది తనంతట తానుగా తనతోపాటుగా హరిజనులను దేవాలయంలోనికి ఆహ్వానించి దైవ దర్శన భాగ్యం కలిగించిన ఉదంతమును వివరించినప్పుడు ప్రజలు ఆనంద పరవళ్లైరి పురాణ గ్రంథముల నుండి శ్లోకములలో అస్పృశ్యత శాస్త్ర సమ్మతం గానని అనేక ఉదాహరణలిచ్చి పండిత పామర రంజకముగా మహోపన్యాసము చేసిరి.

శ్రీ కె. శకలోపంగారు శంకరులు, రామానుజులు వంటి మత ప్రవర్తకులు హరిజనులవంటి దీన జనోద్ధరణకు ఎట్లు పని చేసినదియు, మతంగ కన్య అరుంధతిని ప్రజ్ఞాశాలి వశిష్ఠుడు వివాహమాడినంటుదోషములేదని నిరూపించిన సంగతి, మహా పతివ్రత అరుంధతిని హిందువు లందరు ఎట్లు పూజించు చున్నది సోదాహరణముగా వివరించిరి.

శ్రీ మల్లవరపు శాస్త్రిగారు మాట్లాడుచూ ధర్మ నిరతితో శాంతి పోయినా స్వార్థ దృష్టితో జరోచించినా హరిజనోద్ధరణ సవర్ణులకే ఎక్కువ లాభదాయకమని. శతాబ్దముల కొలది అవమానములను, బాధలను సహించియు హిందూ ధర్మమును విడవాడకుండగ పట్టిన పట్టు విడవక రామభజనే చేయుచున్న హరిజనులను ప్రత్యేక భక్తి గౌరవం మెచ్చుకోవలెనని. మన పొలములోను, మిల్లులోను, పటాలములోను నిత్యమూ మనకెంతో సేవచేయుచు, సకల విధముల సహకారులుగ నున్న హరిజనులను కరదీపి వారికి తుది తుది శుభతలు, తెలివి తేటలు,మంచి పెడ్డ పేర్చి ఉద్ధరించుట ఉభయులకు లాభకరమనిది.మూఢనమ్మకములు, దురాచారమును, విడచిసంఘము కు లాభదాయక మార్పులను చేబట్టినందులకు శాలి లేదిపో హిందూ సంఘమునకు, దేశమునకు చాలా అరిష్టము కలుగునని హెచ్చరించిరి.

కాకినాడ హాస్టలు బాలికలు భజన కీర్తనలు పాడుచు సుమారు వెయ్యి మందితో గ్రామవీధుల గుండా పెద్ద ఊరేగింపు జరిగినది.

గ్రామంలోని పంచాయితీ బోర్డు ఆఫీసువద్ద జరిగిన మరొక సభకు గ్రామ పెద్ద, వృద్ధుడైన శ్రీ యాళ్ళ అప్పల స్వామిగారు అధ్యక్షులు. శ్రీ శకలోపంగారు అస్పృశ్యతా నివారణావశ్యకతను సవిస్తరముగా తిరిగి ఉద్ఘాటించిరి. శ్రీ మంగం గని రాజుగారు (హరిజన) అతిథులకు తేనీటివిందు చేసిరి. గత నాలుగు రోజులుగా హరిజన కార్యకర్తలు శ్రీ ఆర్. వి. రత్నం, శ్రీ ఎస్. వి. రత్నంగారలు దగ్గరి గ్రామాలలో ప్రచారంకు వచ్చి వీరి అతిథ్యము నొం

(మిగతా 8వ పేజీలో)

వాషింగ్టన్ లో శ్రీ మొరార్జీ కార్యక్రమం

వాషింగ్టన్, సెప్టెం

యల్.యం.ఇ.ఇ. కోర్సు

హైదరాబాదు, సెప్టెంబరు 4

హైదరాబాదులోని ప్రభుత్వ సాంకేతిక కళాశాలలో యల్. యం. ఇ ఇ డిప్లొమా పరీక్షలో ఉత్తీర్ణ విద్యార్థులు మార్చిన నిలబస్ ప్రకారం హైదరాబాదులోని రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణ వ్యవహార బోర్డు వారిచే తెలంగాణా సాంకేతిక కళాశాలకు నిర్వహించబడు యల్ యం ఇ యల్. ఇ ఇ డిప్లొమా పరీక్షకు హాజరు కావచ్చునని ప్రభుత్వం ఉత్తరువు చేసింది. పరీక్ష విషయాలు వగైరా వివరాలు సాంకేతిక కళాశాల ప్రిన్సిపాలు వద్ద నుండి నేరుగా పొందవచ్చును.

హైదరాబాద్, సెప్టెంబర్ 4

నగరంలోని జానర్ హోస్పిటల్ రోడ్డులో ఇన్‌స్టిట్యూట్‌కు శ్రీ చత్తారి నవాబ్ 2 వేల రూపాయలు విరాళం ఇచ్చారు.

వ్యవసాయశాఖ సూపరింటెండెంట్

మార్కెటింగ్ ఆఫీసర్స్ ఆఫీసు, బాంబర్లి స్టేషన్ రోడ్, శ్రీ సోమయాజులు ఈవిధంగా వ్రాస్తున్నారు: నేడు డాక్టర్ లుఖ్మాన్ గారిచే నా కండ్లను పరీక్ష చేయించుకునే అవకాశం కల్గింది. వీరికి కంటి పరీక్ష చేయడంలో అనుభవమే గాకుండా మంచి నేర్పు కూడా ఉంది. కంటి పరీక్షను సరిగా చేయించుకోదలచిన వారందరికీ డాక్టర్ లుఖ్మాన్, ప్రొప్రయిటర్ "జనతాఆప్టిషియన్" నిజాంషాహిరోడ్, హైదరాబాద్ వారివద్దకు వెళ్ళమని నా సలహా ప్రజాసేవ చేయడానికి భగవంతుడు వీరికి ఆయురారోగ్యాలు ఇచ్చుగాక. (సం. శ్రీ సోమయాజులు) 29-11-57 (మార్కెటింగ్ ఆఫీసర్స్ కార్యాలయపు సూపరింటెండెంట్)

సెంట్రల్ రైల్వే టెండరు ప్రకటన

విశాఖపట్నం-పర్లీవైజ్‌వాత్ సెక్షనులో 112/3-85 మైలువద్ద 1/30' గిర్డర్ బిడ్జి వేయడానికి, ఎటాక్సు 8-గ్రేడ్ చేయడానికి; 111/16నుంచి 112 వరకు మైలువద్ద 7/40' గిర్డర్ బిడ్జియొక్క ఎప్రోచ్ బ్యాంక్స్‌ను పాతుటకు సీలువేయబడిన టెండర్లు నిర్ణీత ఫారములపై 18-9-1958 న మధ్యాహ్నం ఒంటిగంట వరకు తీసుకొనబడును.

పనియొక్క కంట్రాక్టు భాగపు రమారమి విలువ రు 57,700/-. అవసరమయ్యే బయానా మొత్తం, రు. 2,900/-

ఇతర వివరాలను, ఒక్కొక్కటి 3 రూపాయలు ఖరీదు చేసే టెండరు ఫారములను సికింద్రాబాద్‌లోని సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగు శాఖ) వారి నుంచి 17-9-1958వ మధ్యాహ్నం 1-00 గంట లోపున పొందవచ్చును.

9వ సంయుక్త వారం!

బాంబే ఫిలిమ్స్ వారి

యహూదీ

సోహరాబ్ మోడి, దిలీప్ కుమార్, మీనాకుమారి, నిగార్ సకీర్ హుసేన్, అన్వర్, మీనూముంతాజ్, హెలెన్

నిర్మాత: సొహరాబ్ మోడి — దర్శకత్వం: బిమల్ రాయ్

సంగీతం: శంకర్, జైకిషన్

జమరుద్ & రాయల్

హైదరాబాద్

చిత్రజ సికింద్రాబాద్

ఆటల సమయాలు: 9-30, 6-30, 9-30

-శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్-

(Trupix)

వారఫలాలు

7-9-1958నుంచి 13-9-1958 వరకు

టి. యస్. పి. శాస్త్రి

ధరలు; వేడి, బంగారాలు మందం 13 నిలకడగా ఉండదు. ప్రత్తి నూలు వార ప్రారంభంలో పెరిగి చివర తగ్గును. నూనెలు, వేరుశెనగ పప్పు యీ వారం తేజి. ధాన్యాలు, అపరాలు నిలకడగా ఉండును.

మేషం

(అశ్వని; భరణి; కృత్తిక 1)

ఈ వారం మీకు ప్రోత్సాహంగా ఉంటుంది. పూర్తి కావలసిన సమస్యలు ముఖ్యుల సహాయంతో పరిష్కార మార్గానికి వచ్చే సూచనలు కన్పడును. కళత్రాభివృద్ధి వైరుధ్యం మీకు అనుకూలంగా మారుతారు. మీరుకూడా వాతావరణానికి అనుకూలంగా పనులు సాధించే ప్రయత్నం చేయడం మంచిది. కుటుంబ సంబంధమైన వ్యవహారాలు సమయోచితంగా దక్కుబాటు చేయాలి. బంధువుల శుభకార్యముల యందు మధ్యవర్తిత్వం చేస్తారు వస్తువాహనాలు కొంటారు. సంతానంవల్ల సుఖసంతోషాలు పొందుతారు. వృత్తి వ్యాపారాలు చికాకు కల్గించును. ఉద్యోగంలో స్థిమితముండదు 7, 8, 9 సజ్జన సాంగత్యం, వినోదాలు ధన లాభం, శుభవార్త. 11 నుంచి 13 కుటుంబ చిక్కులు, బద్ధకం, అనారోగ్యం.

వృషభం

(కృత్తిక 2,3,4 రోహిణి, మృగశిర 1,2)

మీరు తాత్కాలికంగా వచ్చే చిక్కులను పెద్దవిగా పెంచి కలవరపడతారు దాని వల్ల కలవడం కాకుండా మానసికంగా అశాంతి కలుగ చేసుకుంటారు. సమయం చూచి మమ్మల్ని అనవసరపు వ్యవహారాలలో దింపడానికి కొందరు ప్రయత్నిస్తారు. మీరు ధైర్యంతో ఉండి మీపనులను నిర్వహించండి. కోర్టు వ్యవహారాలు అనుకూలించును. స్థిరాస్తికి సంబంధించిన చికాకులు తీరి పోవును. బంధు వర్గానికి మీరు సహాయ పడతారు. వృత్తి వ్యాపారాలలో శ్రద్ధతగ్గుతుంది, ఉద్యోగం గౌరవంగా జరిగిపోతుంది. 7,8,9 మనోచింత, పనులయందు నిస్పృహ. డబ్బు ఖర్చు. 10, 11 శుభ వార్త, ప్రయాణాలు, 12 13 అనుమానాలు, వృథా ఖర్చులు.

మిథునం

(మృగశిర 3,4 ఆరుద్ర, పునర్వసు 1, 2, 3)

ఈ వారం డబ్బు ఇబ్బందులుండవు మీరు చేసే పనులలో మనుష్య సహాయం, ధైర్యం కల్గుతుంది. శుభ కార్య ప్రయత్నాలు పూర్తి కాగలవు బంధుమిత్రుల తో కాస్త ఓపిక ఉంటుంది. పరిచయంతో మీ మాటకు విలువ పెరుగుతుంది. సంతానం వల్ల సంతోషం కల్గుతుంది. గవర్నమెంటుతో సంబంధించిన పనులు నెరవేరును. స్థిరాస్తి అభివృద్ధి దేస్తారు. డాక్టరికి విశేషంగా ఖర్చు చేస్తారు, వృత్తి వ్యాపారాలు మార్పులతో అభివృద్ధి చెందుతాయి ఉద్యోగం సంతోషంగా గడుస్తుంది 7,8,9 పెద్దల దర్శనం, సంతోషం, 10,11 చికాకులు, ప్రిప్పట, ధన నష్టం, 12,13 శుభ లేఖలు, సహాయం.

కర్కాటకం

(పునర్వసు 4; పుష్యమి, ఆశ్లేష)

మీ మాటకు విలువ పెరుగుతుంది. గత వారం కంటె డబ్బు రాబడి మేలుగా ఉంటుంది, అయితే, మీ ఆదాయం కంటె ఖర్చులు, ఎక్కువ ఇప్పుడు నర్దుబాట్లు చేయలేక చిక్కులలో తగులుకోవలసి వస్తుంది. స్థిరాస్తి అభివృద్ధి ప్రయత్నాలలో ప్రస్తుతం అనుకూలత ఉండదు. మీరు ఎదురు చూస్తున్న బంధు సహాయం లభించకపోగా స్థిమ్మార్యాలు కూడా పడ్డే అవకాశముంది అశాంతివల్ల ఆరోగ్యం కూడా బాగుండదు అప్పు ఇచ్చినవి లభించక పెరుగుతుంది కుటుంబ సౌఖ్యం తక్కువ. వృత్తి వ్యాపారాలలో మార్పులుండవు ఉద్యోగం మర్యాదగా గడిచిపోతుంది 7,8,9 ప్రిప్పట, అనారోగ్యం, డబ్బు ఖర్చు. విసుగుదల 10,11 ధనలాభం ప్రయాణాలు, ఉత్సాహం, 12,13 అనుకోని ఖర్చులు, బద్ధకం, వైరాగ్యం

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

మీరు పట్టుదలతో పెద్ద వ్యవహారాలు సాధించ గల్గుతారు. కొందరు మిత్రుల్ని నమ్మించి తప్పుమార్గాలకు త్రిప్పేప్రయత్నం చేస్తారు. ముందుగానే యీవాసన తెలియడంవల్ల జాగ్రత్తగా తప్పించుకుంటారు. ఆదాయానికి లోటుండదు కుటుంబఖర్చులు పెరుగుతాయి. విలువగల వస్తువులు కొంటారు మిల్లులు, ఖనిజములు, యంత్రములు మొదలైనవాటిని అభివృద్ధిచేస్తారు బంధువుల శుభకార్యముల బాధ్యత పైన పడుతుంది, వృత్తి వ్యాపారాలలో అనుకూలమార్పులు వచ్చును. ఉద్యోగంలో అభివృద్ధి కనపడుతుంది. 7,8,9 మిత్ర దర్శనం, వ్యవహారజయం, సంఘ గౌరవం, 10,11 డబ్బునష్టం, వివాదాలు, ప్రయాణం, 12,13 పెద్దలదర్శనం, ధనలాభం.

కన్య

(ఉత్తర 2, 3, 4 హస్త, చిత్త 1, 2)

ఈ వారంలో చాలా ముఖ్యమైన మార్పులు వచ్చును. డబ్బుకు లోటుండదు మీ జాగ్రత్తవల్ల డబ్బు ఖర్చు తగ్గుతుంది, బంధువులతో సంతోషంగా కాలం గడుపుతారు. పుణ్య శుభ కార్యాలు నెరవేరుతాయి. మీ పనులలో శ్రమ లేకుండా మనుష్య సహాయం లభిస్తుంది. అధికారుల్లతో జాగ్రత్తగా వ్యవహరించాలి అనవసరమైన వివాదాలు రాకుండా హృదయికగా ఉండండి, అప్పులు ఇవ్వడం వంటి పనులు చేయవద్దు. స్పెక్యులేషన్ లాభించదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహంగా ఉండును. ఉద్యోగంలో గౌరవం పొందుతారు 7 నుంచి 11 శుభప్రదమైన ప్రయాణాలు, సంఘ మర్యాద, సంతోషం, సజ్జన సాంగత్యం 12, 13 ధన నష్టం, నిందలు, వృథా శ్రమ.

తుల

(చిత్త 3, 4; స్వాతి, విశాఖ 1,2,3)

మీకు ఈ వారం అన్ని విధాల ప్రోత్సాహంగా ఉంటుంది, డబ్బురాబడి పెరుగుతుంది. చేతి కందుతుంది. ఎంత వచ్చినా ఖర్చులు తగ్గించ లేరు. ఆహార నియమాలు పాటించక పోవటం వల్ల ఆరోగ్యం చెడవచ్చును. అప్పుడప్పుడు నౌకర్లతో విసుగుదల చెందుతారు. గొప్పవారి వల్ల గౌరవ మర్యాదలు పొందుతారు. స్థిరాస్తి అభివృద్ధికి సాహసాలు పడ్డుదును. నిత్య వ్యవహారాలు జయప్రదంగా సాగుతాయి, మనసుకు ఉత్సాహం కల్గించే వార్తలు వింటారు. వృత్తివ్యాపారాలు అభివృద్ధిగా ఉంటవి ఉద్యోగం ప్రోత్సాహంగా జరుగును. 7,8,9 వినోదాలు, అశాంతి, డబ్బురాబడి, అకాల నిద్ర. 10 నుంచి 13 భార్యానుకూలత, వినోదాలు, ఉత్సాహం, దైవచింతన.

వృశ్చికం

(విశాఖ 4; అనూరాధ; జ్యేష్ఠ)

ఈ వారం మీకు కొంత ప్రోత్సాహంగా ఉంటుంది. కుటుంబంలో ముఖ్యమైన మార్పులు వచ్చును. అధికార్ల సహాయం లభిస్తుంది, పిల్లల ఆరోగ్యక్షేమాలు సరిగా ఉండవు. రాబడి లేకపోయినా ఖర్చులు మాత్రం తప్పవు సహచరులతో అభిప్రాయ భేధాలు రాకుండా జాగ్రత్త పడండి. ఆప్తులతో శుభసంతోష కార్యాలలో పాల్గొంటారు సంఘంలో గౌరవ మర్యాదలు పెరిగే అవకాశమున్నది. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలించును. స్పెక్యులేషన్ వంటి వాటియందు దిగవద్దు వృత్తివ్యాపారాలు అభివృద్ధిగా ఉండును. ఉద్యోగంలో అభివృద్ధికి అవకాశం లభించును. 7 నుంచి11 గాయాలు ఋణబాధ, కుటుంబ అనారోగ్యాలు, వివాదాలు, 12, 13, భార్యజయం డబ్బురాబడి, అధికార్ల దర్శనం.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

మీరు చేతికి వస్తుందనుకున్న డబ్బు సమయానికి రాదు లోగడ పెరిగిపోయిన ఋణాలు నర్దుబాట్లు చేయలేరు దైనందిన వ్యవహారాలలో శ్రమ ఎక్కువ. మీరు ఎంత జాగ్రత్తగా మసలుకున్నా మీ బంధు మిత్రులు మిమ్మల్ని అపార్థం చేసుకుంటారు నౌకర్లవల్ల ఇబ్బందులు, నష్టం వస్తే సూచనలున్నవి. దూరపు బంధువులు వస్తారు మాతృవర్గ బంధువులలో నష్టం కల్గుతుంది. స్థిరాస్తి అభివృద్ధి ప్రయత్నాలు కొనసాగవు. బయట ఉన్న సుఖం ఇంట్లో ఉండదు వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహంగా ఉంటాయి. ఉద్యోగంలో శుభవార్త వింటారు. 7 8 9 వస్తు సంప్రాప్తి. వినోద కాలక్షేపం, సజ్జనాంగత్యం, 10 నుంచి 13 అనారోగ్యం, గాయ భయం, వివాదాలు, బద్ధకం,

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4; శ్రవణం, ధనిష్ట 1,2)

మీచేతిలో నలుగుతున్న పనులు అనుకూలంగా పరిణమిస్తాయి. మీ ప్రయత్నాలకు దైవబలంతో పాటు అధికార్లు సహాయంగా ఉంటారు కుటుంబంలో శుభపుణ్య కార్యాలు నెరవేరును సంతాన ఆరోగ్యం బాగుండదు, దండుగ ఖర్చులు చేస్తారు. డబ్బు ఇబ్బందులుండవు. స్థిరాస్తికి సంబంధించిన చిక్కులు మెల్లగా నర్దుబాటు అవుతాయి పితృవర్గ బంధువులలో నష్టం వచ్చే సూచనలున్నవి. వృత్తి వ్యాపారాలు నూతన మార్గాన్ని నడిపిస్తారు ఉద్యోగంలో అభివృద్ధి కనపడుతుంది. యంత్రములవల్ల చికాకులు కల్గును, 7నుంచి 11 సంఘ గౌరవం, పెద్దల దర్శనం, ధనప్రాప్తి దేవతా కార్యాలు 12, 13 అతిగ్రహం డబ్బునష్టం, మనోవేదన కార్యాటంకం.

మఖ్దుల్ శ్రీ కృష్ణ గ్రంథాలయం

మఖ్దుల్ (మహబూబ్‌నగర్ జిల్లా), ఆగస్టు 28

మఖ్దుల్‌లో కొత్తగా శ్రీ కృష్ణ గ్రంథాలయము, వయోజన పాఠశాల ప్రారంభించబడినవి.

మొదట ఈ గ్రంథాలయము, వయోజన పాఠశాల శ్రీయుతులు జి నర్సింలు, గాయిలు, హనుమయ్య, వి. నరసింలు, పి. కూర్మన్న, వి. నరసప్ప గారల దివ్య సహాయంతో ప్రారంభించబడినవి వయోజన పాఠశాలకు కావలసిన ఖర్చు గూడా వీరే భరిస్తూ ఉండే వారు, వయోజనుల సాంఘిక సేవ ద్వారా యీ గ్రంథాలయాని కి ఒక ప్రత్యేక గది కట్టి, దానికి అలంకారాలు చేశారు. ఆగస్టు 26 వ తేదీ సాయంత్రం 5 గంటలకు తాలూకా ఫెయిర్మన్ గిర్మి నాగప్పగారు ఈ గ్రంథాలయానికి ప్రారంభోత్సవం జరిపారు ఈ ఉత్సవము మహా వైభవంగా జరిగింది, చాలా మంది ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ సంస్థకు శ్రీ గిర్మి నాగప్పగారు అధ్యక్షులుగాను, శ్రీ వి నర్సింలు కార్యదర్శిగాను, శ్రీ బి, నర్సప్పగారు సంయుక్త కార్యదర్శిగాను ఎన్నికైనారు.

శ్రీ గిర్మినాగప్పగారు ప్రసంగిస్తూ ఈ గ్రంథాలయమును అభివృద్ధి చేసినట్లయితే ప్రభుత్వ దివ్య సహాయానికి కృషి చేస్తామని, వయోజనులకు దివ్య సహాయం చేస్తామని వాగ్దానం చేశారు.

తాలూకా విద్యాశాఖ పర్యవేక్షకులు శ్రీ ఏ. సుబ్బారావుగారు ప్రసంగిస్తూ మన రాష్ట్రంలోని వయోజనులకు విద్య నేర్పి, వారికి ఉన్నత స్థితి చేకూర్చాలని, ప్రభుత్వం తోడ్పడుతున్నదని అన్నారు, ప్రభుత్వమునుండి దివ్య సహాయము ఇప్పించడానికి తాను చేతనైనదంతా చేస్తానని హామీ యిచ్చారు వయోజన పాఠశాలను వృద్ధిలోనికి తీసుకొని రావాలని ఉద్బోధించారు. ఇంకా కొంత మంది ప్రసంగించిన తరువాత సమావేశం ముగిసింది.

వయోజనులకు 12 పుస్తకాలు ఇస్తామని తాలూకా నాయక్ తహసీల్దార్ శ్రీ బి. రామన్న నాయక్ వాగ్దానం చేశారు. 12 పలకలు ఇస్తామని బేసిక్ పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ కె. తమ్మన్నగారు వాగ్దానం చేశారు. 6 పలకలు ఇస్తామని శ్రీ బి రామన్న నాయక్‌గారు వాగ్దానం చేశారు.

శ్రీకృష్ణ జననం

చెంచెలగూడెం, సెప్టెంబర్ 4

సెప్టెంబర్ 6వ తేదీనుండి 9 వ తేదీ వరకు చంచెలగూడెం శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శ్రీకృష్ణ జనన మహోత్సవాలు జరుగుతవి. ఈ సందర్భాన గీతా పారాయణ, శ్రీకృష్ణ డోలా రోహణం, హరికథ, ఊరేగింపు, ఉట్ల మహోత్సవం, బాలుర నాటక ప్రదర్శనం, ఫిలిమ్ ప్రదర్శనం, గాన సభ మొదలైన కార్యక్రమం యేర్పాటు చేయబడింది. భక్తులందరు విచ్చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, శ్రీకృష్ణ భగవానుని సేవాలాభం పొందాలని శ్రీ దువ్వల చెన్నకృష్ణయ్యగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

కుంభం

(ధనిష్ట 3, 4; శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

ఈ వారం మీకు అన్ని రంగాలలో సంతోషం, తృప్తి కలుగుతుంది. తలపెట్టిన వ్యవహారాలు జయప్రదంగా సాగును. మీరు చేసే ఒక పెద్ద ప్రయత్నం మీకు అనుకూలంగా కలిసివస్తుంది. వ్యాపారం అందరాబాలో మీతో కొంతమంది కలవాలని సంప్రదింపులు జరుపుతారు. సంతానం వల్ల సంతోషం కలుగుతుంది, స్పెక్యులేషన్ లాభిస్తుంది, అకస్మాత్తుగా డబ్బు ఎక్కువ క్రమపడి అనారోగ్యం తెచ్చుకుంటారు. స్థిరాస్తి మొదలైనవి క్రమ పడకుండా అంది వచ్చును. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహంగా ఉండును, ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలించును. 7, 8, 9 ప్రయాణ భంగం, సంతాన చికాకులు, కార్యాలస్యం. అవమానం 10 నుంచి 13 దేవతా కార్యాలు, ద్రవ్య లాభం, శుభవార్త, గౌరవం

మీనం

(పూర్వాభద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

మీరు చేసే ప్రయత్నాలు కలసివచ్చేటట్టు కనపడడం, చివరకు ఎవరో ఒకరు శని గ్రహంలా అడ్డుతగలడం జరుగుతుంది. ప్రస్తుతం కోర్టు వ్యవహారాలకు దూరంగా ఉండడం మంచిది, సాధ్యమైనంత వరకు పట్టుదలలు వద్దు, ప్రతికూలతలు మిమ్మల్ని చూసి భయపడతారు. అత్యవసరమైన ప్రయాణాలు చేస్తారు. డబ్బు ఏదో విధంగా చేతికి వస్తుంది; స్పెక్యులేషన్ లాభిస్తుంది. మిమ్మల్ని వంచన చేసి డబ్బుఖర్చు చేయిస్తారు. పాడి పశువులు మీరనుకున్నంత ఉండవు. వృత్తి వ్యాపారాలు చికాకులు కల్గించును. ఉద్యోగంలో విసుగుదల పనికిరాదు. 7 నుంచి 11 వస్త్ర నష్టం, స్త్రీ ఘాతాలు, ప్రిప్పట, గాయాలు 12, 13 కార్య సాధన, శుభ వార్తలు, పెద్దల దర్శనం, ఉత్సాహం.

వర్షం

హైదరాబాద్

ఆదివారం, సెప్టెంబర్ 7, 1958

హైదరాబాద్

హైదరాబాద్—ఎ

405.4 మీ(7140 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్, కార్యక్రమ వివరణ 7-00 తెలుగున వార్తలు 7-10 పి. కుప్పుస్వామి: వయొలిన్ 7-45 లలిత్ సంగీత్ 8-00 ఆంగ్లమునవార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 సంస్కృత కార్యక్రమము 8-45 సుగమ్ సంగీత్ 9-00 పిల్లల కార్యక్రమము (ఉర్దూ) 9-45 నేటి వినోద కార్యక్రమము (ఉర్దూ) 10-15 విరామసంగీతము 10-20 గీతావళి 10-30 వి అంకయ్య 11-00 వి. వి. పాటన్‌కర్: హిందూస్థానీ గాత్ర సంగీతము 11-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ 1-00 మరాటీలో కార్యక్రమము 1-45 విరామ సంగీతము 1-50 తెలుగున వార్తలు 2-00 శాస్త్రీయసంగీత్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 ఆటవిడుపు(పిల్లలకార్యక్రమము) 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ; రుక్మదేవి: బుర్రకథ, పి. లెక్కర్జి, బృందము, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామసీమ; రుక్మదేవి: బుర్రకథ 7-30 వి.వి. పాటన్‌కర్. హిందూస్థానీ గాత్ర సంగీతము 8-30 ఢిల్లీ నుండి రేడియో 8-45 'రేడియో వార్తా వాహిని' 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 రసమయి, ప్రసంగము: వి. చలపతిరావు 9-45 గీతావళి 10-00 వి. అంకయ్య 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

42 02 మీటర్లు (7140 కిలోసై)

ఉ॥ 6-50 హైదరాబాద్ ఎ వలె 8-15 శాస్త్రీయ సంగీతము 8-30 హైదరాబాద్ ఎ వలె 9-00 వి. విశ్వనాథం: వీణ 9-45 ఉపద్రష్ట కృష్ణమూర్తి 10-15 హైదరాబాదు ఎ వలె 11-30 ప్రసార సమాప్తి.

80.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 1-00 ఎ.ఐ ఆర్, వాద్య బృందము 1-50 గీత మంజరి 1-50 హైదరాబాద్ ఎ వలె 2-10 లలిత్ సంగీత 2-20 హైదరాబాద్ ఎ వలె 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 పల్లెడం నాగరాజారావు. ఉయ్యాలపు 6-30 హైదరాబాద్ ఎ వలె 7-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి,

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార తరంగిణి 6-40 భక్తి రంజని మాత్రస్తోత్రం 7-00 తెలుగున వార్తలు 7-15 మారెళ్ళ శేషచార్యులు: వయొలిన్ 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 సుప్రభాతమ్ 8 45 ప్రసార సమాప్తి

మ॥ 1-00 ఎ ఐ. ఆర్. వాద్యబృందము 1-30 శాస్త్రీయ సంగీత 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2-00 సుగమ్ సంగీత 2-20 ఆటవిడుపు 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, ప్రకటనలు, ధరలు. వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 డాక్యుమెంటరీ చిత్రాలు సమీక్ష 7-40 లలిత సంగీతము: వైజయంతీదేవి 8-00 ఎమ్. కమలాదేవి 8-30 ఢిల్లీ నుండి రేడియో 8-45 శాస్త్రీయ సంగీతము 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 లలిత సంగీతము: వై. శారదాదేవి 9-30 రసమయి 9-45 శాస్త్రీయ వాద్యసంగీత్ 10-00 ఎమ్. కమలాదేవి 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సోమవారం, సెప్టెంబరు 8, 1958

హైదరాబాద్

42 02 మీటర్లు (7140 కిలోసై)

హైదరాబాదు—ఎ

ఉ॥ 6-50 సుప్రభాత్, కార్యక్రమ వివరణ 7-00 తెలుగున వార్తలు 7-15 కె. డి. కటీకర్: హిందూస్థానీ గాత్ర సంగీతము 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 కర్నాటక సంగీత పాఠము 8-45 ఖాన్ సాహెబ్ డి.కె.: తబ్లా 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 సుగమ్ సంగీత్ 1-00 వాద్య సంగీత్ 1-10 గానలహరి 1-50 తెలుగున వార్తలు 2-00 శాస్త్రీయ సంగీత్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 ఉన్నత పాఠశాలలకు 2-50 విరామ సంగీతము 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 3-30 విరామ సంగీతము 3-45 పాఠశాలలకు (ఉర్దూ) 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ; రుక్మదేవి: బుర్రకథ, పి. లెక్కర్జి, బృందము, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామసీమ; రూపకము 7-30 వింతధోరణులు: ఎప్పుడూ తనగోడవే, ప్రసంగము: పి. సాంబశివరావు 7-40 ప్రశ్నోత్తరాలకు జవాబులు 7-45 చదలవాడ సుబ్బయ్య: వయొలిన్ 8-30 శాస్త్రీయలో ప్రయాణికుని అనుభూతి 8-55 విరామ సంగీతము 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 సుగమ్ సంగీత్ 9-45 కె. డి. కటీకర్: హిందూస్థానీ గాత్ర సంగీతము 10-00 ఖాన్ సాహెబ్ డి.కె.: తబ్లా 10-15 కె. డి. కటీకర్: హిందూస్థానీ గాత్రసంగీతము 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

42 02 మీటర్లు (7140 కిలోసై)

ఉ॥ 6-50 హైదరాబాద్ ఎ వలె 8-15 వయొలిన్: నిలయ విద్యాంసుడు 8-30 హైదరాబాద్ ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

80 66 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 డి. కె. పట్టమ్మాళ్ 2-20 హైదరాబాద్ ఎ వలె 3-45 ప్రాదేశిక సంగీత్ 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 నాదస్వరం 6-30 హైదరాబాద్ ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార తరంగిణి 6-40 భక్తి రంజని మాత్రస్తోత్రం 7-00 తెలుగున వార్తలు 7-15 మారెళ్ళ శేషచార్యులు: వయొలిన్ 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 సుప్రభాతమ్ 8 45 ప్రసార సమాప్తి

మ॥ 1-00 సుగమ సంగీతము 1-30 శాస్త్రీయ వాద్య సంగీత్ 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2-00 వయొలిన్: నిలయ విద్యాంసుడు 2-20 ఉన్నత పాఠశాలకు 2-50 వయొలిన్: నిలయ విద్యాంసుడు 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 3-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 వింతధోరణులు 7-40 విరామ సంగీతము 7-45 చదలవాడ సుబ్బయ్య: వయొలిన్ 8-30 శాస్త్రీయలో ప్రయాణికుని అనుభూతి 8-55 విరామ సంగీతము 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 విశ్వవిద్యాలయములకు 9-30 ఫిల్మ్‌గీతాలు 9-45 సెమ్మంగుడి ఆర్: శ్రీనివాస అయ్యర్ 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

ఆంధ్ర ప్రదేశ్ సాంస్కృతిక సంఘం

హైదరాబాద్, సెప్టెంబరు 4

స్థానిక కళాకారులను ప్రోత్సహించడానికిగాను నగరంలో 'ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక సంఘం, అనే సంస్థ స్థాపించబడింది. ఈ వెలాఖరున ఈ సంస్థ కృత్యంలో పోటీలను జరుపదలుస్తున్నది. సాంస్కృతిక విషయాలలో శ్రద్ధ కలవారు కాచిగూడా స్టేషన్ రోడ్డులోని 'పల్లిసిటీ ఆర్ట్స్ సొసైటీ'కి వ్రాసి సంగతులు తెలుసుకో వచ్చు.

తెలుగున వార్తలు 2-00 శాస్త్రీయ సంగీత్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 ఉన్నత పాఠశాలలకు 2-50 విరామ సంగీతము 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 3-30 విరామ సంగీతము 3-45 పాఠశాలలకు (ఉర్దూ) 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ; రూపకము 7-30 వింతధోరణులు: ఎప్పుడూ తనగోడవే, ప్రసంగము: పి. సాంబశివరావు 7-40 ప్రశ్నోత్తరాలకు జవాబులు 7-45 చదలవాడ సుబ్బయ్య: వయొలిన్ 8-30 శాస్త్రీయలో ప్రయాణికుని అనుభూతి 8-55 విరామ సంగీతము 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 సుగమ్ సంగీత్ 9-45 కె. డి. కటీకర్: హిందూస్థానీ గాత్ర సంగీతము 10-00 ఖాన్ సాహెబ్ డి.కె.: తబ్లా 10-15 కె. డి. కటీకర్: హిందూస్థానీ గాత్రసంగీతము 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

42 02 మీటర్లు (7140 కిలోసై)

ఉ॥ 6-50 హైదరాబాద్ ఎ వలె 8-15 వయొలిన్: నిలయ విద్యాంసుడు 8-30 హైదరాబాద్ ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

80 66 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 డి. కె. పట్టమ్మాళ్ 2-20 హైదరాబాద్ ఎ వలె 3-45 ప్రాదేశిక సంగీత్ 4-15 వా

ఇండియాకు బ్రిటన్ ఆర్థిక సహాయం

4 కోట్ల పౌనులు అందజేయ నున్నట్టు అధికార ప్రకటన

లండన్, సెప్టెంబర్ 4

ఇండియా ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ గత కొన్ని రోజులుగా ఇక్కడ జరిపిన సంప్రదింపుల ఫలితంగా, వచ్చే మార్చి 31వ తేదీలోగా ఇండియాకు 4 కోట్ల పౌనుల మేరకు ఆర్థిక సహాయం అందజేయ నున్నట్టు బ్రిటిష్ ప్రభుత్వం నేడు ప్రకటించినది.

ప్రస్తుత అవసరాలను తీర్చుకొనటంలో ఉపయోగపడగలదని ఈ ఆర్థిక సహాయంగాక, ఇండియా ద్వితీయ ప్రణాళికకు సంబంధించిన దీర్ఘ కాల అవసరాల విషయంలో కూడా ఇండియాకు తను సహాయం చేసే విషయమై బ్రిటన్ పానుభూతితో పరిశీలించగలదని బ్రిటిష్ ఖజానా శాఖ నేడు జారీ చేసిన ఒక ప్రకటనలో వెల్లడించబడినది.

భారత ప్రభుత్వ ఆర్థిక శాఖ మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ బ్రిటన్ నాయకులతో సంభాషణలు పూర్తి చేసిన తరువాత బ్రిటిష్ ఆర్థిక శాఖ ఈ ప్రకటన చేసింది.

ప్రపంచ బ్యాంక్ ఆధ్వర్యాన ఇటీవల వాషింగ్టన్‌లో వివిధ దేశాల ప్రతినిధుల మధ్య జరిగిన సంభాషణల విషయమై ప్రకటనమ్ ప్రస్తావిస్తూ ఆ సభలో పాల్గొన్న ఇతర దేశాలు గూడా చర్యతీసుకోడానికి సిద్ధంగా ఉంటాయని ఆశించింది.

ఈ విషయాన్ని బ్రిటిష్ ప్రభుత్వం అంతర్జాతీయ బ్యాంకుకు తెలియజేసి, తరువాత బ్రిటన్ నుంచి భారత దేశానికి లభ్యం చేయవలసిన సహాయానికి సంబంధించిన వివరాలను గూర్చి భారత దేశంతో ద్వైపాక్షిక రాయబారాలు ప్రారంభిస్తుందని బ్రిటిష్ ఆర్థికశాఖ చేసిన ప్రకటన తెలుపుతున్నది.

సవరణ

5-9-58వ తేదీ "ఆంధ్రజనత"లో 4వ పేజీలో మొదటి రెండు కాలంలో ప్రకటింపబడిన నిజాంసుగర్ ఫ్యాక్టరీ ప్రకటనలో ఆఖరుపేరాలో డివిడెండ్ చెల్లించే బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ కు బదులు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అని చదువుకొనగలరు.

లింగంపల్లి—కాచీగూడ జంక్షన్ వద్ద శ్రీ రామకృష్ణ రావు సిబిల్ కర్ ఎడ్వొకేట్ బంగళా ఎదురుగా ఉన్న 1400 చ. గజాల (A 8-58) ప్లాటు ఆదివారం సెప్టెంబర్ 7 వ తేదీన పగలు 10 గంటలకు పొజిషన్ తో వేలం వేయబడును. నీరు, ఫ్లష్ ఏర్పాట్లు ఉన్నాయి.

కపూర్ అండ్ కో
కమిషన్ ఏజంట్స్ శంకర్ బాగ్

(B.N.P)



సోల్ ఏజంట్లు: దాదా అండ్ కో
86, నైనియప్ప నాయక్ స్ట్రీట్, మద్రాసు-1

కమ్యూనిస్టుల మనస్తత్వానికి ప్రతిబింబం

కేరళ పరిస్థితులపై ధేబర్ ప్రకటన

బొంబాయి, సెప్టెంబర్ 4

రాష్ట్రంలో భద్రత లేదని కేరళ ప్రజలు భయపడుతున్నట్లు తనకు తన పించిందని కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడు శ్రీ ధేబర్ ఈ రోజున ఇక్కడ అన్నారు. కేరళకు రాకపూర్వమే తనకీ సంగతి తెలిసి ఉన్నదని ఆయన అన్నారు.

నేటిసాయంకాలం ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ ధేబర్ ఇలా అన్నారు: "కమ్యూనిస్టులు కాని వారికి కేరళలో భద్రత లేదనే భావం దేశమంతటా వ్యాపించి ఉన్నది రాజ్యాంగ విధానానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వంతన పరిపాలనా విధానాలను నిర్ణయించ జాలకుండా ఉన్నదనే భావం గూడా ప్రబలి ఉన్నది రాజకీయ రంగంమంచీ, సహకార రంగంమంచీ, ఇంకా ఇతర అన్ని రంగాలనుంచీ, కమ్యూనిస్టులు కాని వారు క్రమేపీతొలివేయబడుతున్నారనే భావం ప్రబలి ఉన్నది. నేను ఈ నాడు కేరళలో చూచినది కమ్యూనిస్టుల మనస్తత్వము యొక్క ప్రతిబింబమే. ప్రజాస్వామ్యంలోనూ, రాజ్యాంగ విధానంలోనూ కమ్యూనిస్టుల విశ్వాస రాహిత్యమే ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా దేశంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొని రావాలంటే ప్రజాస్వామ్యంలోనూ, రాజ్యాంగ విధానంలోనూ విశ్వాసం ఉండడం అవసరం.

"కేరళలో జరిగిన దౌర్జన్యాలు చెదురుగా జరిగిన సంఘటనలు కావు కమ్యూనిస్టుపార్టీ వ్యూహరచనా విధానంలో అంతర్భాగమైనట్లు కనిపిస్తున్నది. రాష్ట్రంలో కమ్యూనిస్టుల పరిపాలనా చరిత్రను తెలుసుకుంటే ఈ మాటనిజమని స్పష్టమౌతుంది. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, రాష్ట్ర ప్రభుత్వాధికారుల నిర్ణయాలను తోసిరాజు చేయదలిచినట్లు కనిపిస్తున్నవి. చెదురుగా ఈ సూచనలు కనిపించినప్పటికీ అవి ఆందోళనకరంగా ఉన్నవి. రాష్ట్రంలో జరిగిన సంఘటనల విషయమై కమ్యూనిస్టు పార్టీ యిచ్చిన సంజాయిషీ భారతదేశానికి సంతృప్తి కలిగించలేదు, ఈ సంఘటనలకు ప్రతి పక్షవర్గాల వారే బాధ్యులని రాష్ట్రప్రభుత్వంపై ప్రతి పక్షవర్గాల వారు తప్పుడు ప్రచారం సాగిస్తున్నారని కమ్యూనిస్టు పార్టీ అన్నది, భారత జాతీయ కాంగ్రెసు రాజ్యాంగ విధానానికీ, ప్రజాస్వామ్యానికీ కట్టుబడి ఉన్నది. ఈ మార్గాన్ని మనం ఎంత మాత్రము అతిక్రమించము" అని కాంగ్రెస్ మహాసభాధ్యక్షులు అన్నారు.

రాష్ట్రంలో పట్టు పరిశ్రమాభివృద్ధి

ప్రోత్సహించడానికి ప్రభుత్వ చర్యలు

హైదరాబాద్, సెప్టెంబరు 4

హిందూపూర్, పాల్మనేర్, చింతలపూడి ప్రాంతాలలో పట్టును కండెలుగా చుట్టే కర్మాగారాలను ప్రభుత్వం స్థాపించింది రాష్ట్రంలో పట్టు పరిశ్రమ క్రమేపీ అభివృద్ధి నొందుచున్నది. 500 ఎకరాలలో మల్బరీ చెట్లు పెంచుచున్నారు పట్టు పురుగులను పెంచేవారి నుండి పట్టు కాయలను కొనే విషయాన్ని ప్రభుత్వం వారు పరిశీలించారు. ఇటీవలి వరకు ఈ పట్టుకాయలను ఇతర రాష్ట్రాల వారు అమ్ముతూ ఉండే వారు. పట్టు పరిశ్రమకు ప్రోత్సాహమివ్వడానికీ, పట్టుకాయలను ఉత్పత్తి చేసే వారికి కొత్కము, సరసమైన ధర లభించడానికీ ప్రభుత్వం రూ. 14 వేలు పెట్టుబడిగా మంజూరు చేశారు. ఈ ద్రవ్యంతో హిందూపూర్, పాల్మనేర్, చింతలపూడి ప్రాంతాలలో పట్టుకాయల కొంటారు ఈ ద్రవ్యం చాలకపోతే ఇంకా ఎక్కువ మొత్తం గూడా మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని తెలుస్తున్నది.

ధర్మవరము, ఆర్మూర్, సిద్దిపేట, పెద్దాపురం పట్టు బట్టల నేతకు ప్రసిద్ధి వహించిన వని పాఠకులకు తెలిసే ఉన్నది పరిశ్రమలశాఖ కేంద్రాలలో కండెలుగా చుట్టబడిన పట్టు ఈ ముఖ్య కేంద్రాలలో పట్టుబట్టలు నేయడానికి ఉపయోగపడుతుంది.

అరకులోయలో 100 ఎకరాలలో తోటను అభివృద్ధిచేయడానికి రాష్ట్రపరిశ్రమల శాఖవారు సంకల్పిస్తున్నారని తెలుస్తున్నది. ఈ విషయంలో పరిశ్రమల శాఖ తీసుకొన్న చర్యలతోపాటు బహుళార్థ సాధకప్రకల్పం క్రింద గూడా చర్యలు ఇదివరకే తీసుకొన బడినవని తెలుస్తున్నది. మహదేవ్‌పూర్, వెంకటాపూర్ ప్రాంతాలలో పట్టు కాయల కొనుగోలుకు ప్రభుత్వం ప్రత్యేకంగా డబ్బు కేటాయించింది.

చిత్తూరు రవాణా ఆఫీసరు ఉత్తరువు

చెల్లదని హైకోర్టులో రిట్ దరఖాస్తు

హైదరాబాద్, సెప్టెంబర్ 4

మోటారు వన్ను బకాయిలను వసూలు చేయాలని చిత్తూరు ప్రాంతీయ రవాణా అధికారి జారీచేసిన ఉత్తరువు సక్రమమైనది కాదని చిత్తూరు మోటార్ ట్రాన్స్‌పోర్టు కంపెని పక్షాన పెట్టిన రిట్ దరఖాస్తును విచారించడానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ రంగనాథం రెడ్డిగారు అంగీకరించారు. ట్రాన్స్‌పోర్టు అధికారి ఉత్తరువు అమలును ఆపివేయడానికి న్యాయమూర్తి తాత్కాలిక స్టేఆర్డరు ఇచ్చారు.

రిట్ దరఖాస్తు దారుడు ఈ క్రింది విధంగా వాదించాడు: ఈ ఉత్తరువు నిరంకుశమైనదిగాను, హాస్యాస్పదమైనదిగాను ఉన్నది. ప్రతిరాష్ట్రంలోనూ 7 మైళ్ళు బస్సునడిపే ఆపరేటరు ప్రతి రాష్ట్రంలోనూ 100 మైళ్ళు బస్సునడిపే ఆపరేటరు చెల్లించినంత పన్ను చెల్లించవలసివస్తుంది. వాణిజ్యవ్యాపారాలు, రాకపోకలు స్వేచ్ఛగా జరగాలని భారత రాజ్యాంగ విధానంనిర్దేశిస్తున్నది. ఈ స్వేచ్ఛకు భంగం కలిగించే చర్య ఏదైనా రాజ్యాంగ విరుద్ధం రాష్ట్రాలు అనేకం ఉన్న భారతయూనియను ఏకమవడం వల్ల ఇష్టం వచ్చినచోటికి వెళ్ళే అధికారం పౌరులందరికీ ఉన్నది.

అమెరికన్ నీగ్రో ఉరితీత నిలుపుదల

ఆలబామా సుప్రీమ్‌కోర్టు నిర్ణయం

మౌంట్‌గోమరి (ఆలబామా), సెప్టెంబరు 4

ఒక వృద్ధ తెల్ల జాతి వితంతువు నుండి ఒక డాలరు 95 సెట్లు అపహరించిన నేరానికి మరణ దండన విధించబడిన 55 ఏళ్ళ నీగ్రో జిమ్మీ విల్సన్ ఉరితీత నేడు నిరవధికంగా వాయిదా పడింది.

తన కేసును తిరిగి విచారించాలని జిమ్మీ విల్సన్ పెట్టుకొన్న దరఖాస్తుపై నేడు నిర్ణయం జరగదని ఆలబామా రాష్ట్ర సుప్రీమ్ కోర్టు ప్రకటించింది. ఈ నిర్ణయం వల్ల ఉరితీత వాయిదా పడింది. అప్పీలు విచారణలో ఉండగా మరణ దండన విధించబడిన వారిని ఉరితీయడానికి వీలులేదు. రేపే ఎలెక్ట్రిక్ చెయిర్‌లో విల్సన్‌ను ఉరితీయ వలసి ఉండెను.

జిమ్మీ విల్సన్ చిల్లర మల్లర పనులు చేస్తూ ఉండేవాడు. దొంగతనాలు చేసినందుకు ఇదివరకే రెండు సార్లు కారాగార శిక్ష అనుభవించాడు. 82 ఏళ్ల వృద్ధస్త్రీ మిసెస్ ఎట్టెల్లీ కార్కర్ ఇంటిలో ప్రవేశించి ఆమెవద్ద నుండి ఒకడాలర్ 95 సెంట్లు సంగ్రహించాడనే నేరం గత సంవత్సరం జూలై మాసంలో అతనిపై ఆరోపించబడింది. ఆలబామా న్యాయ శాస్త్రాన్ని అనుసరించి దొంగతనం మరణ దండన విధించ దగిన నేరంగా పరిగణించ బడుతున్నది విల్సన్ తన్ను బలవంతంగా చెరచడానికి ప్రయత్నించాడని విచారణ సమయాన మిసెస్ ఎట్టెల్లీకార్కరు సాక్ష్యమిచ్చింది. ఐనప్పటికీ ఆ స్త్రీని చెరచడానికి ప్రయత్నించాడనే నేరం అతనిపై ఆరోపించ బడలేదు.

విల్సన్‌కు మరణ దండన విధించినట్టు ప్రకటించినప్పటినుంచీ అతని పాపాన్ని రక్షించాలనీ, కేసును తిరిగి విచారించాలనీ కోరుతూ ఆలబామా గవర్నరు జేమ్స్ ఫాల్సన్‌కు అమెరికా నుంచీ, ఇతర దేశాల నుంచి ఉత్తరాలు, తంతి వార్తలు, కేబిలు వార్తలూ టెలిఫోను సందేశాలుగా వచ్చాయి.

నిజాంకాలేజి తెలుగు యూనియన్

హైదరాబాద్, సెప్టెంబరు 4

శ్రీ ఎస్. వెంకటాచారిగారు నిజాం కాలేజి తెలుగు యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికైనారు. ఉపాధ్యక్షులుగా శ్రీ ఎమ్. శంకరరావు, కార్యదర్శిగా శ్రీ విక్రమ్ ఎన్నికైనారు.

సంస్కృత సంఘం ఎన్నికలు

నిజాంకాలేజి సంస్కృత సంఘాధ్యక్షుడుగా శ్రీ మాధవ్ కట్టి ఎన్నికైనారు ఉపాధ్యక్షుడుగా శ్రీ సి. సుధాకర్, కార్యదర్శిగా శ్రీ కె. ఎస్. లక్ష్మణ రెడ్డిగారలు ఎన్నికైనారు

అసుపత్రులలో విజిటర్ల వేళలు

హైదరాబాద్, ఆగస్టు 4

జంటనగరాలలోని ప్రభుత్వ ఆసుపత్రులన్నింటిలో సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు విజిటర్ల వేళలుగా నిర్ణయించబడినవి. ఆసమయంలో వారు లోపలికి వచ్చి తమవారిని కలుసుకోవచ్చు.

ఎ. ఐ. సి. సి. మహాసభకు సన్నాహాలు

ఆహ్వాన సంఘం నిర్ణయాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 5

నగరంలో జరుగనున్న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశానికి 1,25,100 రూపాయలు ఖర్చు చేయవలసి ఉంటుందని ఆహ్వాన సంఘం అంచనా వేసినది.

ఆహ్వాన సంఘ ప్రథమ సమావేశం నేడు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డిగారి అధ్యక్షతన జరిగినది.

ఎ. ఐ. సి. సి. సమావేశానికి సంబంధించిన వివిధ పనులను పూర్తి చేయటానికి గాను ఆహ్వాన సంఘం కొన్ని ఉప సంఘాలను నియమించినది.

ఆర్థిక ఉపసంఘం సభ్యులుగా శ్రీయుతులు కొత్తూరి సీతయ్యగుప్త, వానుదేవశాయ్, కల్వ సూర్యనారాయణ నియమింపబడ్డారు.

ఇతర ఉపసంఘాల వివరాలు: పెండాల్ ఉపసంఘం అధ్యక్షులుగా సహకారశాఖామంత్రి నవాబ్ మెహదీ నవాజ్‌జంగ్, స్థలం, రవాణా ఉప సంఘం అధ్యక్షులుగా ప్లానింగ్ మంత్రి వల్లూరి బసవరాజుగారు, ఆహార ఉపసంఘం అధ్యక్షులుగా హోం మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిగారు, వల్లిసిటీ ఉపసంఘం అధ్యక్షులుగా శ్రీ కొండాలక్ష్మణ్, సాంస్కృతిక కార్యక్రమాల ఉపసంఘం అధ్యక్షుడుగా విద్యామంత్రి శ్రీ ఎస్. బి. వి. పట్టాభిరామరావుగారు నియమింపబడ్డారు.

వలంటీర్ల విషయమై ఎ.ఐ.సి.సి. ప్రతినిధి శ్రీ షాకూర్ ఖాయ్‌సా జాగ్రత్త పడతారు.

సెప్టెంబర్ 15 లోగా ఆహ్వాన సంఘ సభ్యులను చేర్చించే కార్యక్రమం పూర్తి కాగలదని, ఈవిధంగా విస్తృతమైన ఆహ్వాన సంఘం మొదటి సమావేశం సెప్టెంబర్ మూడవ వారంలో జరుగుతుందని శ్రీ పిడతల రంగారెడ్డిగారు అన్నారు. ఈ సమావేశంలో భావి కార్యక్రమాన్ని నిర్ణయిస్తారు.

వెయ్యి రూపాయలు లేదా అంతకు పైగా విరాళా లిచ్చిన వారిని దోనర్లుగాను, వంద రూపాయలు లేదా అంతకు పైగా విరాళా లిచ్చేవారిని ఆహ్వానసంఘసభ్యులుగానువరిగణిస్తారు

స్కూల్ ఫైనల్ పరీక్షలో విద్యార్థుల డింకీలు

విచారణసంఘం దర్యాప్తులు ప్రారంభం

హైదరాబాద్, సెప్టెంబర్ 5

ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలో ఎక్కువగా విద్యార్థులు డింకీలు కొట్టడానికి కారణాలేమిటో తెలుసుకొనటానికి గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన విచారణసంఘంవారు తమ పని ప్రారంభించారు.

విచారణసంఘం అధ్యక్షులు విజయనగరం మహారాజా కాలేజి మాజీ ప్రిన్సిపాల్ శ్రీ డాక్టర్ ఎ. ఎల్. నారాయణ, శాసనసభ్యుడు శ్రీ పి. ఆంథోనీ రెడ్డి, ఎగువసభ సభ్యుడు శ్రీ జి. రంగారావు, పాలనాయుడు శ్రీ జి. గంగారెడ్డి సభ్యులు.

జంటనగరాలలో కిందటి సంవత్సరం ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షకు విద్యార్థులను పంపిన విద్యాసంస్థలను విచారణసంఘంవారు ఇటీవల సందర్శించారు. విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులతోను, ప్రిన్సిపాలులతోనూ వారు చర్చలు జరిపారు విచారణసంఘ సభ్యులు వెస్ట్ నిద్యాశాఖ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ సిద్ధ మహమ్మద్ బేగ్ కూడా ఉన్నారు

విచారణ సంఘం వారు దర్యాప్తు జరుపుతున్న విషయానికి సంబంధించి పాఠశాలల ప్రధానోపాధ్యాయులందరికీ ప్రశ్నావళిని జారీచేసినట్టు తెలుస్తున్నది

విచారణసంఘం తనవివేదికను నవంబర్ నెలాఖరులోగా సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించినట్టుకూడా తెలుస్తున్నది

జంటనగరాలలో తమ పనిని పూర్తి చేసుకొని విచారణ సంఘం వారు సెప్టెంబర్ 8 వ తేదీనుంచి 18 వ తేదీవరకు కర్నూలు జిల్లాలో పర్యటిస్తారు.

దేవరకొండ మార్కెటింగ్ సంఘం

దేవరకొండ, సెప్టెంబరు 4

దేవరకొండ తాలూకా మార్కెటింగ్ సొసైటీ 15 వ వార్షిక మహాసభ సెప్టెంబరు 28 వ తేదీ సాయంత్రం 5 గంటలకు క్లబ్బులో జరుగుతుందని అడ్వొకేటు శ్రీ కొండలరావుగారు తెలుపుతున్నారు. ఈ విషయం పాటాదార్లకు పోస్టు ద్వారా తెలుపబడుతున్నది.

నగరంలో నేడు

చంచలగూడా జైలులో ఆంజనేయ-సుమహాదేవియాలో రేపు రాత్రి 8 గంటలకు కవిసమ్మేళన (ముషాయిరా) జరుగుతుంది

○ ● ○

సైదాబాద్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవాలయంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి ఉత్సవాలను నేడూ, రేపూ జరపడానికి అఖిల భారత వైష్ణవ భక్తసమాజం వారు నిర్ణయించారు. నేడుసాయంత్రం ఫిల్మును ప్రదర్శించడానికి గూడా సన్నాహాలు చేయబడింది. భక్తులందరూ విచ్చేసి ఉత్సవాలను జయప్రదం చేయాలని సమాజ కార్యదర్శి విజ్ఞప్తి చేస్తున్నారు.

○ ○ ○

సుప్రసిద్ధ హాస్య రచయితలైన శ్రీ భమిడిపాటి రామేశ్వరరావుగారు దివంగతులైన నందరాజున శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయంలో సాయంత్రం 6 గంటలకు సంగీత సభ జరుగుతుంది రాష్ట్ర విద్యామంత్రి శ్రీ బుర్రను ప్రభాకర పట్టాభిరామారావుగారు అధ్యక్షత వహిస్తారు. ఉపన్యాసకులు:

శ్రీయుతులు కుసుగంటి సీతారామయ్య, ఖండవల్లి లక్ష్మీరంజనం, మునిమాణిక్యం నరసింహారావు.

బ్రిటన్ వ్యతిరేకత

లండన్, సెప్టెంబర్ 5

కోస్తాతీరపు 12 మైళ్ళ వరకు తన సముద్ర జలాల హద్దును విస్తరించినట్టు ఐస్లాండ్ కమ్యూనిస్టు చైనా తీసిన ప్రకటనకు బ్రిటన్ తిరస్కరించ వచ్చని అభిజ్ఞ వర్గాలవారు భావిస్తున్నారు.

మధ్యతరగతి కుటుంబ జీవిత గాథ.....
పుష్ప పిక్చర్స్ సమర్పించు

ఘర్ - సంసార్

తారాగణం: నర్గిస్, బలరాజ్‌సాహ్నీ, రాజేంద్రకుమార్, కుమ్‌కుమ్, షమ్మీ, జానీ వాకర్
దర్శకత్వం: వి. ఎమ్. వ్యాస్ సంగీతం: రవి పాటలు: మజరూహ్
— : తర్వాత చిత్రం : —
అశోక్ హైదరాబాద్ మనోహర్ సికింద్రాబాద్
(Frupix) — విజయ రిలీజ్ —

విజయవంతమైన 6వ సంయుక్త వారం!
శ్రీ ప్రొడక్షన్స్ వారి
మంచిమనసుకు మంచిరోజులు

ఎన్. టి. రామారావు
రేలంగి
రమణమూర్తి
రా. సులోచన
గిరిజ

సాగర్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్
మార్కండేయ వరంగల్ రమేష్ నిజామాబాద్
ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30
(Cima) —రాజశ్రీ రిలీజ్—

సంసారంకోసం, సుఖశాంతులకోసం పరితపించిపోయిన ఒక స్త్రీ గాథ
ఈ చిత్రాన్ని ఒకసారిచూస్తే, పురుషులు, స్త్రీలు, పిల్లలు, ఎవరైనాగాని—వేనోళ్ళ శ్లాఘిస్తారు...
నేడే త్వరపడి మీ సీటును రిజర్వు చేసుకొనండి
బి. ఆర్. ఫిలిమ్స్ వారి

సాధనా
(జాతీయ స్త్రీత్వానికి సంబంధించిన గాథ)

తారాగణం: వైజయంతీమాల, సునీల్‌దత్, లీలాచిట్నిస్, మన్‌మోహన్‌కృష్ణ, రాధాకృష్ణ

నిర్మాత, దర్శకుడు	కథ స్క్రీన్ ప్లే, సంభాషణలు	సంగీతం	పాటలు
బి. ఆర్. చోప్రా	పండిట్ ముఖ్‌రామ్‌శర్మ	ఎస్. దత్తా	సాహిర్

దీపక్ మహల్ హైదరాబాద్
నేడు, రేపు, 4 ఆటలు:
12-15, 3-30, 6-30, 9-30
8వ తేదీనుంచి ప్రతిరోజు 3-30 గంటలకుమ్యాటినీ

అజంతా సికింద్రాబాద్
నేడు, రేపు, 4 ఆటలు:
12-45, 3-30, 6-30, 9-30

ఉన్నత తరగతులకుమాత్రం ఉదయం 11 గంటలనుంచి 1-00 గంటవరకు ఎడ్వాన్సులుకింగ్ గలదు
"సాధనా" చిత్రం కథను సిలోన్ రేడియోలో ప్రతి బుధవారంరాత్రి 9 గంటలకు, ప్రతి ఆదివారం ఉదయం 9-45 గంటలకు వినవచ్చును.
(Cima) — ఆల్ ఇండియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్ —

కాకినాడ వైద్య కళాశాల

ఈ నెల 15 వ తేదీన ప్రారంభోత్సవం

హైదరాబాద్, సెప్టెంబర్ 5

కాకినాడ వైద్య విద్యా సంఘం స్థాపించిన వైద్య కళాశాల ఈ నెల 15 వ తేదీన తెరువబడనున్నది.

పై విషయాన్ని కాకినాడ వైద్య విద్యా సంఘం డైరక్టర్ డాక్టర్ ఎం.వి. కృష్ణరావుగారు నేడిక్కడ వెల్లడించారు.

డాక్టర్ కృష్ణరావుగారు నేడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారిని, ఆరోగ్యశాఖ కార్యదర్శిని, వైద్యశాఖ డైరక్టరును కలుసుకొన్న తర్వాత పై ప్రకటన చేశారు.

ఈ వైద్యకళాశాల ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అనుబంధం చేయబడుతుంది, ఏటేటా కళాశాలలో 100 మంది విద్యార్థులను చేర్చుకొంటారు. కాకినాడలోని అవాధ శిశు కరదాలయ భవనంలో ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవల వాలుగు లక్షల రూపాయలు ఖర్చులు చేసి ఈ భవనానికి మార్పులు, చేర్పులు చేశారు.

కళాశాల నిమిత్తం వైద్య విద్యా సంఘం ఇంతవరకు ప్రజల నుంచి 5 లక్షల రూపాయల మేరకు విరాళాలు వసూలు చేసినది. కాలేజీలో ప్రవేశించగోరే విద్యార్థుల తల్లి తండ్రుల నుంచి మరో 14 లక్షల రూపాయలు వసూలు చేశారు.

బోధనా అనుపత్రి అవసరాలకు తగినట్టుగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కాకినాడలోని ప్రభుత్వ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయటానికి అంగీకరించినది; ప్రస్తుతం ఈ ఆసుపత్రిలో 400 మంచాలు ఉన్నవి.

ప్రభుత్వ ప్రతినిధులను కూడా చేర్చుకొనటానికి వీలుగా వైద్య విద్యా సంఘం కార్య నిర్వాహక వర్గాన్ని పునర్నిర్మించ దలచినట్టు డాక్టర్ కృష్ణరావుగారు వెల్లడించారు. కార్య నిర్వాహక వర్గాలలో ఆరోగ్య శాఖ కార్యదర్శికి, వైద్యశాఖ డైరక్టర్‌కి, కాకినాడ ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్‌కి, తూర్పు గోదావరి జిల్లా కలక్టర్‌కి స్థానం కల్పించ బడుతోందని ఆయన అన్నారు, వీరు గాక, కాకినాడ వైద్య కళాశాలకు భూరివిరాళా మిచ్చిన శ్రీ హరిశ్చంద్ర ప్రసాద్‌గారిని కార్య నిర్వాహక వర్గ సభ్యులుగా చేర్చు కొనుచున్నామని కూడా ఆయన అన్నారు.

దేశంలో బియ్యం సేకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5

ఈ సంవత్సరం ఇంత వరకు దేశంలో 2,48,400 టన్నుల బియ్యాన్ని సేకరించటం జరిగినదని ఆహార, వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ నేడు లోక్ సభలో వెల్లడించారు.

హరిజన సంక్షేమ దినోత్సవం

(8వ పేజీ తరువాయి)

18. దగ్గిరి గ్రామములనుంచి చాలమంది హరిజన, నవర్గులు యీ కార్యక్రమంలో పాల్గొనిరి ఉదయం హరిజనవాడలో పారిశుద్ధ్య కార్యక్రమ జరిగి, విద్యాప్రబోధం చేయబడినది

ఈ రోజు సాయంత్రం 5 గంటలకు కాకినాడ గాంధీభవనంలో హరిజన సంక్షేమ దినోత్సవం. ఆంబేద్కర్ చరిత్రపై పుస్తకం ప్రారంభోత్సవం జరిగినది శ్రీయుతులు దేవరకొండ శ్రీ. రాఘవశాస్త్రులు, కృష్ణబ్రహ్మ శాస్త్రులు పాల్గొనిరి హాస్టల్ బాలికల గీతములు పాడిరి.

Printed and Published by Srimati Seeta Yudhvir at VIR MILAP PRESS Mukramjah Road, Hyderabad, Editor K. S. Subrahmanyam